

VISALAANDHRA, VIJAYAWADA-4. Phone. 376 * * * Regd No. H- 203

విశాలాంధ్ర

సంపుటి 14 సంచిక 49] విజయవాడ * 4-5-1964 సోమవారం [4 పేజీలు 7 న.పై.

గుంటూరులో 15 వేల మంది కార్మికులతో అతి కోలాహలంగా మే దినోత్సవ ప్రదర్శనలు

"ప్రపంచ కార్మికులారా ఏకంకండి" అనే నినాదం ప్రతిధ్వనింపజేస్తూ ప్రభలతోనూ, వాయిద్యాలతోనూ పురవీధుల్లో పెద్ద ఊరేగింపు

జూట్ కార్మికుల సమ్మెను బలపరుస్తూ బహిరంగసభ తీర్మానం

గుంటూరు, మే 2

మే దినోత్సవ సందర్భంలో నిన్న గుంటూరులోని వివిధ పరిశ్రమలకు చెందిన పదిహేనువేల మంది కార్మికులు ప్రదర్శనలు జరిపారు.

ఊరేగింపు విద్యుద్దీపాలు అమర్చిన 50 ప్రభలతోను, ప్లే కార్డులతోను, ఎర్ర జెండాలతోను, తప్పెట్లతోనూ, నృత్య ప్రదర్శనలతోనూ విశిష్ట వేషాలతోనూ పట్టణ ముఖ్యవీధులగుండా సాగింది.

తరువాత గాంధి పార్కులో జరిగిన బహిరంగ సభకు కార్మిక నాయకులు శ్రీ కనపర్తి నాగయ్య అధ్యక్షతవహించారు. సభలో కమ్యూనిస్టుపార్టీ నాయకులు శ్రీ తుండ్ర రాజేశ్వరరావు, శ్రీ వేములపల్లి కృష్ణ, కాసన సత్యులు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య ప్రసంగించారు.

తక్కువగా జూట్ మిల్లు కార్మికుల సమ్మెను బలపరుస్తూ కార్మికులకు ఆర్థికసహాయంచేయాలనీ, ప్రభుత్వం కలుగజేసుకొని, కార్మికులకు న్యాయం కలుగజేయాలనీ అధ్యక్షుడు ప్రతిపాదించిన తీర్మానాన్ని సభ ఏకగ్రీవంగా ఆమోదించింది.

సభానంతరం పాతగుంటూరు యువజన నాట్యమండలివారిచే 'వెంకన్న కావురం' జనత అర్టు థియేటర్‌వారిచే 'నాటకం', శ్రీ కనకాచారి బ్రదర్స్ పార్టీచే భరతనాట్యం ప్రదర్శింపబడ్డాయి.

భరతనాట్య ప్రదర్శకులకు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య ఉచితరీతిని బహుమతులిచ్చి సత్కరించారు.

శ్రీ మతి సిన్హాపై వచ్చిన ఆరోపణలు

తగిన ఆధారాలు లేవని అటార్నీ జనరల్ నివేదిక

న్యూఢిల్లీ, మే 2

కేంద్ర ఆర్థికశాఖా డిప్యూటీ మంత్రిణి శ్రీమతి తారకేశ్వరీ సిన్హాకు వ్యతిరేకంగా విచారణకు తగిన ఆధారాలు లేవని అటార్నీ జనరల్ శ్రీ సి. కె. దఫ్తరీ ప్రధాని నెహ్రూకు నివేదిక సమర్పించినట్లు తెలుస్తోంది.

రాజధానిలోని డిఫెన్సు కాంప్లెక్స్ ఇల్లు కట్టి శ్రీమతి సిన్హా సంపాదించిందన్న ఆరోపణకు ఆధారం లేదని కూడా తెలియజేసినట్టు తెలుస్తోంది.

కేంద్ర హోంమంత్రి ఈ కేసును తనకు పంపించినందుకు చిన్న అభ్యంతరం తెలియజేసినట్లుకూడా తెలుస్తోంది.

ఇంతకు ముందు మంత్రులపై వచ్చే ఆరోపణలను తనదగ్గరకు పంపించవద్దనీ, ఇటువంటి కేసుల విచారణకు తగిన విధానాన్ని రూపొందించాలని సూచించినట్లు తెలుస్తోంది.

శ్రీ నెహ్రూ - అబ్దుల్లా చర్చల కొనసాగింపు

న్యూఢిల్లీ, మే 3

కాశ్మీర్ సమస్యకు సంబంధించిన అనేక అంశాలపై నేడు కూడా శ్రీ అబ్దుల్లా ప్రధాన మంత్రితో తన చర్చలు కొనసాగించారు.

శ్రీ అబ్దుల్లా నేడు ఉదయం ప్రధానమంత్రి శ్రీ నెహ్రూను కలుసుకొని గంటకు పైగా చర్చించారు.

దీనికి ముందు పాకిస్తాన్‌లో ఉన్న భారత హైకమిషనర్ శ్రీ పార్థసారథి ప్రధాన మంత్రి నివాసంలో శ్రీ అబ్దుల్లాను కలుసుకున్నారు. ఆయన అరగంటపాటు శ్రీ నెహ్రూ అబ్దుల్లాలతో ఉన్నారు. శ్రీ పార్థసారథి భారత ప్రభుత్వంతో సమాలోచనల నిమిత్తమై ఇక్కడికి వచ్చారు.

కేంద్ర మంత్రి శ్రీ హుమయూన్ కబీర్‌తో కూడా శ్రీ అబ్దుల్లా నేడు సమావేశం జరిపారు.

శ్రీయుతులు పరీదుల్‌హక్, అన్సారీ, ఆర్. కె. ఖాదిల్కార్ మున్నగు కొంతమంది పార్లమెంటు సభ్యులుకూడా షేక్ అబ్దుల్లాను కలుసుకొని సంభాషించారు.

షేక్ అబ్దుల్లాకు పాకిస్తాన్ ఆహ్వానం

న్యూఢిల్లీ, మే 2

పాకిస్తాన్‌ను దర్శించాలనే ఆహ్వానాన్ని తాను అంగీకరించాననీ, సరియైన సమయం" కోసం వేచియున్నాననీ నేడు షేక్ అబ్దుల్లా ఇక్కడన్నారు.

చిటగాంగ్‌లో 'మే' దినోత్సవం

ఢాకా, మే. 2

చిటగాంగ్‌లో నిన్న మే దినోత్సవం సందర్భంలో జరిగిన ప్రదర్శనల్లో సార్వజనీన వయోజన ఓటు హక్కునూ, ప్రత్యక్ష ఎన్నికలనూ దేశంలో తిరిగి అమలు జరపాలని డిమాండుచేస్తూ, ప్రదర్శకులు నినాదాలిచ్చారని పత్రికలు ప్రకటించాయి.

ఈ సందర్భంలో జరిగిన సభలో ప్రసంగిస్తూ జాతీయ ప్రజాతంత్ర సంఘటన ప్రధాన కార్యదర్శి మహ్మద్ అలి ప్రజలను పోరాటానికి సిద్ధంకావలసిందిగా ఉద్బోధించారు.

పెద్ద దుణభారాన్నీ, నిస్సహాయమైన బిడేశీ 'సహాయాన్నీ' అయూబ్ ఖాన్ ప్రభుత్వం దేశానికి కట్టిపెడుతున్నదని మహ్మద్ అలీ విమర్శించారు.

రాజకీయ ఖైదీలనందరిని విడుదల చేయాలనీ, విద్యార్థులపై తీసివున్న నిర్బంధదస్త్రాలన్నింటిని రద్దుచేయాలని ప్రభుత్వాన్నికోరుతూ ఒక తీర్మానం చేశారు.

ఈసభలో జరిగిన మేడే ప్రదర్శనలోకూడా ఇలాంటి తీర్మానం చేశారు.

కుండపోతగా వర్షంకురుస్తున్నా లెక్కచేయకుండా వేలకొలది ప్రజలు ఈ మేదినోత్సవ ప్రదర్శనంలో పాల్గొన్నారు.

కేరళలో బియ్యం ధరల పెరుగుదల

తిరువనంతపురం, మే 2

కేరళలో బియ్యం ధరలు ఏప్రిల్ మాసంలో అస్తా ఒకటికి 5 రూపాయలనుండి 7 రూపాయలవరకూ పెరిగాయి.

ఎక్కువమంది వాడే బాంబా బియ్యం బస్తా జీడు మార్కెట్‌లో 43 రూపాయలుండే ఏప్రిల్‌లో వర రూపాయలకు పెరిగింది.

గత మాసం 14 వ తేదీన బెంగుళూరులో జరపాలని నిర్ణయించుకొన్న దక్షిణ ప్రాంత ఆహార మంత్రుల ఆమోదం వాయిదా పడింది. ఆసమావేశం జరుగుతే ఈ మాసంలో తిరువనంతపురంలో జరుగుతుందని భావిస్తున్నారు.

మద్రాసు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలనుండి కేరళ రాష్ట్రానికి ఎక్కువ బియ్యం కేటాయించినందువల్ల తీవ్రమైన చిక్కులు రావచ్చునని షేక్ అబ్దుల్లాకుహోంమంత్రి నందా స్పష్టీకరణ

న్యూఢిల్లీ, మే 2

కాశ్మీర్ ప్రస్తుత పరిస్థితిలో ఎలాంటిమార్పు చేసినా తీవ్రమైన చిక్కులు సంభవించగలవని కేంద్ర హోం మంత్రి శ్రీ నందా నేడు షేక్ అబ్దుల్లాకు స్పష్టంగా చెప్పారు.

శ్రీ నందా నేడిక్కడ షేక్ అబ్దుల్లాతో జరిపిన చర్చల సందర్భంగా ఈ విషయం చెప్పారు.

కాశ్మీర్ విషయంలో ఇప్పటిపరిస్థితిని నిలబెట్టడమే శాంతికి, సుస్థిరత్వానికి, అభివృద్ధికి ఉత్తమోత్తమ మార్గమని శ్రీ నందా విశదం చేశారు.

షేక్ అబ్దుల్లాతో రోజు జరిపిన చర్చల సారాంశాన్ని శ్రీ నందా పత్రికా విలేకరులకు తెలియజేశారు.

శ్రీ నందా నివాసభవనంలో 100 నిమిషాలపాటు జరిగిన ఈ చర్చలలో మీర్ అఫ్జల్ బేగ్, మౌలానా మసూదీలుకూడా పాల్గొన్నారు.

కాశ్మీర్ పై విషయం చూచిన భారతదేశంలో అంతర్భాగమని తాను షేక్ అబ్దుల్లాకు స్పష్టం చేసినట్టు శ్రీనందా వెల్లడించారు. కాశ్మీర్ యిలో విషయం ఈ సమావేశంలో చర్చిస్తారని తెలుస్తున్నది.

ఆహార ధాన్యాల ధరలను అదుపులో పెట్టేందుకు వీలుగా రాష్ట్రంలోని వాణిజ్యాలు ద్వారా జరపరాదేసే బియ్యం సరిమాణాన్ని పెంచవలసినదిగా రాష్ట్రం కేంద్రాన్ని కోరుతూ పుస్తకాలుకూడా తెలుస్తూవుంది.

రాష్ట్రావసరాలకు నెలసరి దాదాపు 7 వేల టన్నుల పంచదార అవసరంకాగా 6 వేల టన్నుల మాత్రమే కేరళకు లభిస్తుంది. బ్లాక్‌మార్కెట్ అమ్మకాన్ని అరికట్టే దృష్టితో పోలీసు వినియోగాన్ని కోటాలను తగ్గించారట కూడా.

'కాశ్మీర్ ప్రతిపత్తిలో' మార్పుతగదు

అందువల్ల తీవ్రమైన చిక్కులు రావచ్చునని షేక్ అబ్దుల్లాకుహోంమంత్రి నందా స్పష్టీకరణ

న్యూఢిల్లీ, మే 2

కాశ్మీర్ ప్రస్తుత పరిస్థితిలో ఎలాంటిమార్పు చేసినా తీవ్రమైన చిక్కులు సంభవించగలవని కేంద్ర హోం మంత్రి శ్రీ నందా నేడు షేక్ అబ్దుల్లాకు స్పష్టంగా చెప్పారు.

శ్రీ నందా నేడిక్కడ షేక్ అబ్దుల్లాతో జరిపిన చర్చల సందర్భంగా ఈ విషయం చెప్పారు.

కాశ్మీర్ విషయంలో ఇప్పటిపరిస్థితిని నిలబెట్టడమే శాంతికి, సుస్థిరత్వానికి, అభివృద్ధికి ఉత్తమోత్తమ మార్గమని శ్రీ నందా విశదం చేశారు.

షేక్ అబ్దుల్లాతో రోజు జరిపిన చర్చల సారాంశాన్ని శ్రీ నందా పత్రికా విలేకరులకు తెలియజేశారు.

శ్రీ నందా నివాసభవనంలో 100 నిమిషాలపాటు జరిగిన ఈ చర్చలలో మీర్ అఫ్జల్ బేగ్, మౌలానా మసూదీలుకూడా పాల్గొన్నారు.

కాశ్మీర్ పై విషయం చూచిన భారతదేశంలో అంతర్భాగమని తాను షేక్ అబ్దుల్లాకు స్పష్టం చేసినట్టు శ్రీనందా వెల్లడించారు. కాశ్మీర్ యిలో విషయం ఈ సమావేశంలో చర్చిస్తారని తెలుస్తున్నది.

ఆహార ధాన్యాల ధరలను అదుపులో పెట్టేందుకు వీలుగా రాష్ట్రంలోని వాణిజ్యాలు ద్వారా జరపరాదేసే బియ్యం సరిమాణాన్ని పెంచవలసినదిగా రాష్ట్రం కేంద్రాన్ని కోరుతూ పుస్తకాలుకూడా తెలుస్తూవుంది.

రాష్ట్రావసరాలకు నెలసరి దాదాపు 7 వేల టన్నుల పంచదార అవసరంకాగా 6 వేల టన్నుల మాత్రమే కేరళకు లభిస్తుంది. బ్లాక్‌మార్కెట్ అమ్మకాన్ని అరికట్టే దృష్టితో పోలీసు వినియోగాన్ని కోటాలను తగ్గించారట కూడా.

కేరళలో ఎయిడెడ్ స్కూళ్ళ టీచర్లకు పెన్షన్

తిరువనంతపురం, మే 2

రాష్ట్రంలోని ఎయిడెడ్ స్కూళ్ళ ఉపాధ్యాయులకు తలకు, నెలకు ఇరవై రూపాయల వంతున పెన్షన్ చెల్లించడానికి కేరళప్రభుత్వం నిర్ణయించినట్లు నేడిక్కడ అధికారప్రకటన వెలువడింది.

1964ఏప్రిల్ 1 నుండి ఈనిర్ణయంప్రకారం పెన్షన్ చెల్లింపబడుతుంది.

ఈ నిర్ణయం ఫలితంగా పెన్షన్ బార్లలో పడ్డవివర వర్గంవారికి ఏడున్నర రూపాయల సౌకర్యం కలుగుతుంది.

ఈ పథకంవల్ల రాష్ట్ర ప్రభుత్వానికి ఏటా ఆరులక్షల రెండ్యాయిలయిదువేల రూపాయలు అదనంగా ఖర్చవుతుంది.

న్యూయార్క్‌కు చాగ్లా పయనం

బొంబాయి, మే 3

భద్రతా సమితి సమావేశాల్లో పాల్గొనే భారత ప్రతినిధి వర్గానికి నాయకత్వం వహించేందుకై కేంద్ర విద్యామంత్రి శ్రీ చాగ్లా నేడు న్యూయార్క్‌కు బయలు దేరారు.

శ్రీ చాగ్లా ఢిల్లీనుండి బొంబాయికి గత శుక్రవారం వచ్చారు.

రైల్వే ప్రయాణీకుల సౌకర్యాలకోసం 4 కోట్ల కేటాయింపు

న్యూఢిల్లీ, మే 2

రైల్వే ప్రయాణీకుల సౌకర్యంకోసం ఈ సంవత్సరం రైల్వేశాఖ 4 కోట్ల రూపాయలను కేటాయించిందని రైల్వేశాఖామంత్రి శ్రీ దానప్ప నేడిక్కడ తెలియజేశారు.

ఇంత పెద్ద మొత్తం ఇవివరకెన్నడూ కేటాయించలేదని కూడా ఆయన చెప్పారు.

జాతీయ రైల్వే వినియోగదార్ల సమాలోచనా సంఘంలో మాట్లాడుతూ ఆయన పై విధంగా తెలియజేశారు.

బ్రాడ్‌గేజిపై 145 స్టీలర్ కోచ్‌లను, మీటర్ గేజ్‌పై అదనంగా 150 స్టీలర్ కోచ్‌లను ఈ ప్రణాళికాకాలానికి నిర్మించే పథకాలు ఉన్నాయని కూడా ఆయన వెల్లడించారు.

మద్రాసు - హౌరా ఎక్స్‌ప్రెస్‌లోనూ, ఢిల్లీ - లక్నో మెయిల్‌లోను ప్రయోగాత్మక ప్రాతిపదికపై ప్రస్తుతం రెండవతరగతి పెట్టెలలో ప్రవేశపెట్టిన పథకసౌకర్యాలను విస్తరింపజేయడానికి రైల్వేశాఖ ఆలోచిస్తూవుంది.

కాశ్మీర్‌పై జయప్రకాశ్ అభిప్రాయాలు ప్రమాదకరం

30 మంది కాంగ్రెస్ పార్లమెంటు సభ్యుల ప్రకటన

న్యూఢిల్లీ, మే 2

కాశ్మీరు సమస్యపై శ్రీ జయప్రకాశ్ నారాయణ అభిప్రాయాలు వాస్తవ విరుద్ధమైనవనీ, ప్రమాదకరమైనవనీ, కాంగ్రెస్ పార్లమెంటు సభ్యులు ముప్పై మంది నేడొక ప్రకటనలో ఖండించారు.

కాశ్మీర్ సమస్యను న్యాయరీత్యా చూడకూడదనీ, నైతిక, రాజకీయ సమస్యగా మాడాలని శ్రీ జయప్రకాశ్ చెప్పినట్లు పత్రికల్లో వచ్చిన వార్తలపై వీరు యీ ప్రకటనచేశారు.

శ్రీ జయప్రకాశ్ అభిప్రాయాలు అని చెప్పబడుతున్నవి తమకు ఎంతో విస్మయాన్ని కల్గించాయని ఆ ప్రకటనలో తెలియ జేశారు.

ఆ ప్రకటనలో యింకా ఘాలా తెలియజేశారు:

"దేశ సార్వభౌమాధికారానికి సంబంధించిన సమస్యలను యింత తేలికగా చూచటం విచారకరం. 45 కోట్ల మంది భారతీయుల భవిష్యత్తు న్యాయం, రాజ్యాంగంపై ఆధార పడకుండా, నైతిక, రాజకీయ సమస్యలనే పదజాలంపై నిర్ణయించటం జాతీయ వివర్తనను దారితీస్తుంది."

భారతదేశంలో కాశ్మీర్ విలీనీకరణ రాజ్యాంగం అనుమతి పొందిన, మార్చబడలేని వాస్తవమనికూడాఆ ప్రకటనలో తెలియజేశారు.

కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ కార్యదర్శులు శ్రీరఘునాథ్‌సింగ్, శ్రీవిభూతిమిశ్ర మొదలైన ముప్పైమంది పార్లమెంటు సభ్యులు ఈ ప్రకటనపై సంతకం చేశారు.

ఈ ప్రకటన చేయకముందు ప్రకటనపై సంతకం చేసిన వారందరూ యిష్టాగోష్ఠిగా చర్చలు జరుపుకున్నారు.

ఆ ప్రకటనలో యింకా యీవిధంగావుంది:

కాశ్మీర్ సమస్యపై కొంతమంది పార్లమెంటుసభ్యుల సమావేశంలో నిన్న శ్రీ జయప్రకాశ్ ప్రసంగించినట్లు పత్రికా వార్తలనుబట్టి తెలుస్తోంది. తన ప్రసంగంలో కొన్ని విషయాలు చెప్పినట్లు తెలుస్తోంది. అవి చాలా విస్మయకరంగా ఉన్నాయి. కాశ్మీర్ సమస్యను న్యాయరీత్యా చూడకూడదనీ, నైతిక, రాజకీయ సమస్యనీ చెప్పినట్లు తెలుస్తోంది. ఆ ప్రకటన వలన వచ్చేచిక్కులనుగానీ, పరిణామాలనుగానీ శ్రీ జయప్రకాశ్ గుర్తించినట్లులేదు. ప్రజలు నైతిక అంగీకారాన్ని న్యాయం తెలియజేస్తుంది అంగీకరించిన ప్రతి రాజకీయ అవగాహన కూడా దేశ న్యాయ చట్టంలో పొందుపర్చబడుతుంది.

సంఘటిత సమాజం అంగీకరించిన మానవ నడవడికను న్యాయచట్టం ప్రతిబింబిస్తుంది. దీనిని అమలు జరపటం పైననే ఒక దేశంలో శాంతి, విస్తృత పరిధిలో ప్రపంచ శాంతి ఆధారపడి ఉంది. రాజ్యాంగాన్ని, న్యాయ చట్టాలనూ విడిచిపెట్టి, వ్యక్తిగత అభిప్రాయాలపై అందులోనూ నైతికంగా, వ్యక్తులకు ప్రభుత్వానికి మధ్య వచ్చిన తగవాలను నిర్ణయిస్తే, దేశంలో పూర్తిగా అరాజకం ఏర్పడుతుంది. సర్వతగల దేశాలు అంగీకరించిన అంతర్జాతీయ చట్టాలను విడిచిపెట్టితే శాంతి ఏక్షణంలో నైనా ప్రమాదంలో లేకుండా పోవచ్చు. దేశ సార్వభౌమాధికారానికి సంబంధించిన సమస్యలను అంత తేలికగా చూడటం విచారకరం. 45 కోట్ల భారతప్రజల భవిష్యత్తు న్యాయం, రాజ్యాంగరీత్యా కాకుండా నైతిక, రాజకీయ

(మిగతా 2వ పేజీలో)

హైస్కూలు పథకాలకు కేంద్రం గ్రాంట్లు

సైన్స్ బోధన విషయమై ప్రత్యేకశ్రద్ధ

న్యూఢిల్లీ, మే 3

తృతీయ పంచవర్ష ప్రణాళిక మిగిలినకాలంలో సెకండరీ పాఠశాలలకు కొన్ని ఎన్నిక చేసిన పథకాలకుగాను నూరు శాతం గ్రాంటు పద్ధతిపై రాష్ట్ర ప్రభుత్వాలకు సహాయం చేయటానికి కేంద్ర విద్యా మంత్రిత్వశాఖ సంసిద్ధత తెలియజేసినట్లు తెలుస్తోంది.

కేంద్ర ప్రభుత్వం సహాయం పొందే యీ పథకాలలో సైన్సు లేబొరేటరీల అభివృద్ధి, సైన్సు ఉపాధ్యాయులకు ప్రత్యేక శిక్షణ, పాఠశాలల గ్రంథాలయాలాభివృద్ధి పథకాలు మంచివి ఉంటాయి.

ఉపాధ్యాయులకు శిక్షణ యిచ్చే సంస్థలను తీసుకోవడానికి, నాల్గవ ప్రణాళిక మొదటి సంవత్సరంలో అవసరమైన ఉపాధ్యాయులను సంపాదించటం వంటి పథకాలకు కూడా కేంద్ర సహాయం లభిస్తుంది.

మంచి స్థితిలో ఉన్న పాఠశాలలలోని లేబొరేటరీలకు కావల్సిన పరికరాలను రెండు సంవత్సరాల లోపల సంపాదించాలని రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్ర విద్యా మంత్రిత్వశాఖ సూచించింది. స్థిరపడిన సెకండరీ పాఠశాలలకు ఒకరు లేక ఇద్దరు సైన్సు ఉపాధ్యాయులకు పదిహేనురాలపాటు 1961-62సంవత్సరంలో పునశ్చరణ తరగతులు నడపాలి. ఇందుమూలకంగా తరువాత సంవత్సరంలో ఆ పాఠ్యాంశంపై అధునాతన పద్ధతులతో బాగా విద్యాబోధన చేయగలుగుతారు.

ప్రతిపాఠశాలలోని గ్రంథాలయానికి శిక్షణ పొందిన లైబ్రేరియన్‌ను మంచివేతనంపై నియమించాలనీ, అతను విద్యార్థులలో చదవాలనే ఆసక్తి కలిగించగలుగుతాడనీ, విద్యా మంత్రిత్వశాఖ సూచించింది. ఈ పథకాలన్నిటికీ కేంద్రం సహాయం చేయటానికి తన సంసిద్ధతను తెలియజేసింది.

దక్షిణ అరేబియా సమాఖ్యలో బ్రిటిష్ వలసపాలనపై సాయుధ పోరాటప్రజ్వలన

ఏడెన్, మే 3

బ్రిటిష్ వలస పాలన క్రిందఉన్న "దక్షిణ అరేబియా సమాఖ్య"లోని కొన్ని కొండజాతుల వారు పై నికులపైన, బ్రిటిష్ అధికారంకింద ఉన్న స్థానిక సాయుధ పోలీసు దళాలపైన, నిన్న దెబ్బ తీశారు. ఈ సంఘటనలో ఒక బ్రిటిష్ పైనికాధికారి, ఒకపై నికురూపానిపోయారనీ, మరొక ఇద్దరు బ్రిటిష్ పై నికులుగాయపడ్డారని, బ్రిటిష్ అధికారవర్గాలవారు అంటున్నారు.

ఈ సంఘర్షణ ఏడెన్‌కి ఉత్తరంగా అరవై మైళ్ళ దూరంలో ఎమెన్ పరిహద్దు సమీప ప్రాంతమయిన రాద్వాన్ మండలలో జరిగిందని ఈ అధికారులు అంటున్నారు.

ఈ పరిస్థితిని ఎదుర్కోడానికి బ్రిటిష్ సుంటి హూటా హూటిని అదనపు పైనిక దళాలను తెప్పించడం ప్రారంభించారు. మొదటిజట్టుగా పందమంది బ్రిటిష్ పైనికులు విమానాల్లో నేడు ఏడెన్ చేరుకున్నారు. మరొక అయిదువందల మంది ఇంకా రానున్నారట.

'దక్షిణ అరేబియా సమాఖ్య'లో బ్రిటిష్ అధికారుల కింద నాలుగువేలమంది స్థానిక పైనికులు ఇవివరకే ఉన్నారు. వీరికాక పందలకొలది బ్రిటిష్ పైనికులుకూడా ఉన్నారు.

ఇప్పుడేర్పడిన పరిస్థితిని ఎదుర్కోడానికి ఇంతపైన్యమూ చాలదనీ, బ్రిటిష్ అధికారులు అంటున్నారు.

ఈ రంగంలో బ్రిటిష్ వలస అయిన ఏడెన్‌నీ, దాని చుట్టూవున్న బ్రిటిష్ 'రక్షిత' ప్రాంతాన్నీ కలిపివేసి "దక్షిణ అరేబియా సమాఖ్య"గా బ్రిటిష్ ప్రభుత్వం ఏర్పాటు చేయడాన్ని ఆ ప్రాంతంలోని వివిధ అరబ్బు తెగలవారు తీవ్రంగావ్యతిరేకిస్తున్నారు. పరిస్థితి అంతరంతర దుర్భరమై, ఇప్పుడు సాయుధ పోరాటం వరకు వచ్చింది.

ఈ పోరాటంలో పాల్గొంటున్న అరబ్బు తెగల పైనికులు సుశిక్షితులుగా ఉన్నారనీ, వారు యూనిఫారాలతోనూ, ఆధునిక ఆయుధాలతోనూ దర్శనమీ ఉన్నారనీ, బ్రిటిష్ అధికారులంటున్నారు.

లావోస్‌లో మితవాద తటస్థపక్షాలమిలాఖత్

సౌవన్నఫౌమా ముఖతః వెల్లడియైన సరికొత్త పరిణామం

వియంతియాన్, మే 2

లావోస్‌లో జనరల్ ఫౌమినోసవాన్ నాయకత్వం కింద ఉన్న 'మితవాద' పక్షమూ, ప్రధాని సౌవన్నఫౌమా నాయకత్వం కిందఉన్న 'తటస్థ' పక్షమూ, ఏకమయాయి. ఈ రెండు పక్షాలకూ ఒక కొత్త ఒప్పందం కుదిరిందనీ. దీని ఫలితంగా మితవాదపక్షం "అదృశ్యమై పోతుంద"నీ సౌవన్నఫౌమా నేడొక ప్రకటన చేశారు.

దేశంలో మిశ్రమ మంత్రివర్గం సక్రమంగా పనిచేసేలా చేయడానికి "ఇవి చివరి ప్రయత్నమ"నీ, ఇందులో సహకరించవలసిందిగా పాథెట్‌లావో పక్ష నాయకుడైన సౌవనోవాంగ్‌ని కోరేందుకు ఆ పక్షం ప్రధాన స్థావరమయిన ఖాంగ్‌ఖే నగరానికి రేపు వెళ్తానని కూడా ఆయన అన్నారు.

ఏప్రిల్ 19 వ తేదీన మితవాద పక్షపై నికాధికారులు రాజధాని వియంతియానెలో పై నిక తిరుగుబాటు జరిపి అధికారాన్ని హస్తగతం చేసుకోవడమూ, మొదట సౌవన్నఫౌమానూ, తక్కిన తటస్థ పక్ష ముఖ్యులనూ అరెస్టు చేయడమూ పాఠకులకు తెలిసినదే. ఆ తరువాత తిరుగుబాటు నాయకులు సౌవన్నఫౌమాను విడుదలచేసి, "మంత్రివర్గంలో పెద్ద మార్పులు" జరిగినట్లయితే ఆతనిప్రభుత్వాన్ని అధికారంలో ఉండనిస్తామనికూడా పాఠకులకు తెలిసినదే. మిశ్రమ మంత్రివర్గంలో భాగస్వామి అయిన పాథెట్‌లావో పక్షం ఈ తిరుగుబాటునుఇదివరకే తీవ్రంగా ఖండించింది. సౌవన్నఫౌమా ప్రధానిగాఉన్న మిశ్రమమంత్రివర్గానికి పూర్తి అధికారాన్ని తిరిగి అప్పగించాలని డిమాండు చేసింది. పరిపాలనా వ్యవహారాలు నిర్విఘ్నంగా కొనసాగాలంటే, రాజధాని వియంతియానె నగరాన్నీ, రాజనివాసమయిన లువాంగ్‌ప్రబాంగ్ నగరాన్నీ తటస్థ ప్రాంతాలుగా ప్రకటించాలనికూడా పాథెట్‌లావో పక్షం కోరింది. వియంతియానె నగరం ఇంకా తిరుగుబాటుదారుల చేతిలోనే ఉంది.

ఇపుడీ కొత్త పరిణామం వచ్చింది.

తన ప్రభుత్వానికి నిజమయిన పాలనాధికారాలు వుంటాయనీ, రక్షణమంత్రి హోదాలో పై నిక వ్యవహారాలన్నిటినీ తానే చూస్తాననీ మితవాదపక్ష పై న్యాయన్నీకూడా ఇకముందు తన అధికారంకిందనే ఉంటాయనీ, సౌవన్నఫౌమా తన ప్రకటనలో తెలిపారు.

ఈ విధంగా 'మితవాద', 'తటస్థ' పక్షాల సాయుధ బలాలు ఏకం కావటంతో, 1960 ఆగస్టులో జరిగిన పక్ష పై నికాధికారి జనరల్ కాంగ్‌లే తిరుగుబాటు చేయడానికి పూర్వం ఉన్నస్థితికి సాయుధ బలాలు తిరిగి వచ్చేశాయని కూడా సౌవన్నఫౌమా అన్నారు.

"మితవాద పక్షం పై నికాధికారాన్ని పూర్తిగా నాకు అప్పగించేలా చేయడానికే నే నిప్పుడు చాలగట్టిగా ప్రయత్నిస్తున్నాననే విషయాన్ని పాథెట్‌లావో పక్షం అర్థంచేసుకోవాలి. నేను కష్టపడి చేస్తున్న ప్రయత్నమంతా ఫలిస్తుందనే ఆశిస్తున్నాన"ని ఆయన తన ప్రకటనలో అన్నారు.

లావోస్‌రాజు సవాంగ్‌వత్తానఒత్తిడి, సభ్యరాజ్యాల ఒత్తిడిపలితంగా, తిరుగుబాటు నాయకులు, ప్రభుత్వంలో పెద్దమార్పులు జరగాలన్న తమ పదేమా డుపైనట్టుపట్టడం ప్రస్తుతానికిమానుకొని, మిశ్రమ మంత్రివర్గంచేత చక్కగా పని చేయించేందుకు సౌవన్నఫౌమా చేస్తున్న ప్రయత్నం ఫలితాలు ఎలాఉంటాయో వేచి చూడదలచుకున్నారని తెలుస్తూంది.

మంత్రివర్గంలోని పాథెట్‌లావో సభ్యులతో సహా, అందరు సభ్యులూ వియంతియానె తిరిగి వచ్చి, తమ తమ పనుల్లో ప్రవేశించవలసిందిగా సౌవన్నఫౌమా, మితవాదపక్షనాయకుడూ ఒక ఉపప్రధానీ అయిన ఫౌమినోసవాన్‌లు ఇటీవల ఒక ప్రకటన చేశారు. కాని, వియంతియానె నగరం తిరుగుబాటు పై నికుల స్వాధీనంలోనేఉంటూ, తమ రక్షణకు తగిన హామీలు లేకుండా ఉన్న పరిస్థితుల్లో అక్కడకు రాగలగడం అసంభవమని పాథెట్‌లావో నాయకులు స్పష్టంచేశారు.

రష్యా, బ్రిటన్ల ప్రకటన

మితవాదపక్ష పై నిక తిరుగుబాటును ఖండిస్తూనూ, లావోస్‌లో జాతీయ ఐక్య తటస్థ ప్రభుత్వం ఏర్పడాలన్న జెనీవా నిర్ణయాలకు పూర్తిగా కట్టుబడి ఉండాలనీ, దేశంలో శాంతి, తటస్థ మార్గాన పురోగమించాలనీ, నొక్కిచెబుతూ, జెనీవా సమావేశ సహాధ్యక్షుల హోదాలో బ్రిటిష్, సోవియట్ విదేశాంగమంత్రులు నిన్న ఒక సంయుక్తప్రకటన చేశారని లండన్ వార్త.

తిరుగుబాటుదారులు తమ ఆక్రమకార్యకలాపాలను వెంటనే మానుకోవాలని కూడా ఈ సంయుక్త ప్రకటన కోరింది.

ఈ సంయుక్త ప్రకటన ప్రతులను లావోస్‌లోని మూడు పక్షాలకు నిన్న అందజేశారు.

యుగోస్లావియాలో కార్మిక సమితులు

బెల్గ్రేడ్, మే 3

యుగోస్లావియా అంతటా ఈ నెలలో కార్మిక సమితులకు ఎన్నికలు తిరిగి జరుగుతాయి. ఫ్యాక్టరీలనూ, ఇంకా ఆర్థిక సంస్థలనూ ఈ సమితులు నిర్వహిస్తాయి.

మొదట యుగోస్లావియాలో కార్మిక సమితులు 1950 లో ఏర్పడబడినాయి. కార్మికులు మంచివీ, ఇతర పనివారినుండి ఎన్నుకోబడిన ప్రతినిధులతో ఈ సమితులు ఏర్పడతాయి. వాటి నిర్వహణలో ఫ్యాక్టరీలూ, ఇతర ఆర్థిక సంస్థలూ వుంచబడినాయి. అతిపూర్వం దేశంలోని ఉత్పత్తిసాధనాలన్నీ జాతీయం చేయబడి ప్రభుత్వం నిర్వహణలో పాగిచబడినాయి. ప్రభుత్వం కార్మికులది గనక ఈ పరిశ్రమలు వగైరాలు పరోక్షంగా కార్మికుల నిర్వహణలో వున్నవే భావనకాని, యుగోస్లావియా 1950లో ఆ నిర్వహణను సరాసరి కార్మికులు ఎన్నుకొన్న సమితులకు స్వాధీనపరచింది. అనాటినుంచీ ఆ సమితుల నిర్వహణ వర్ధతులను సరిదిద్ది, నిర్దుష్టంచేస్తూ, క్రమంగా దేశంలోని ఆర్థికరంగా లన్నింటికీ దానిని విస్తరింపచేస్తూ వస్తూంది.

ఈ కార్మిక సమితులు అన్నవి యుగోస్లావియాలో వచ్చిన ఒక ప్రత్యేక లక్షణం. స్టాలిన్ నాయకత్వాన కమ్యూనిస్టు పార్టీలు ఆ విధానాన్ని "రివిజనిజం"గా భావించి ఖండించాయి. కాని తర్వాత తమ అభిప్రాయాల్ని మార్చుకొన్నాయి. ఆ పద్ధతిని పరిశీలించవలసిందేనని, అది కూడా అనుసరించదగినదేయనీ, రాజ్యాంగ యంత్రం దుర్బలపోవడమనీ మార్క్సిస్టు భావనకు అతీతమెట్టుగా భావించవచ్చునని కృశ్చేవ్ అన్నారు.

ఈ కార్మిక సమితులు ప్రస్తుతం 2,20,000 మంది కార్మికులు సరాసరి ఆర్థిక సంస్థల నిర్వహణలోనూ 1,40,000 మంది పాఠశాలల కమిటీలలోనూ 1,80,000 మంది సహకార సంస్థలలోనూ, 2,60,000 మంది కౌలుదారీ సంస్థలలోనూ మేనేజిమెంటు చేస్తున్నారని అధికారుల ప్రకటనల నుంచి తెలు

విశాలాంధ్ర

కాశ్మీర్ పరిణామాలు

కాశ్మీర్ సమస్యపై ఇటీవలి పరిణామాలు భారత సమైక్యతకు, సార్వభౌమత్వానికి ఖంగీకరంగా తయారై, భారతప్రజలలో తీవ్రాందోళన రేకెత్తిస్తున్నాయి.

కాశ్మీరు భారతదేశంలో అంతర్భాగం కాదనీ, కాశ్మీర్ భవితవ్యాన్ని, కాశ్మీరు ప్రజలే నిర్ణయించుకునే అవకాశం కలిగించాలనీ, కాశ్మీరు విలీనీకరణపై ప్రజాభిప్రాయం వెలువడకూడదనీ, తద్వారా తిరిగి ఇంకోసారి భారతదేశాన్ని విభజించాలనీ షేక్ అబ్దుల్లా, జయప్రకాశ్ నారాయణ్‌లు పాకిస్తాన్‌వాదనలకు మద్దతిస్తూ బాహాటంగా ప్రచారం చేస్తున్నారు. అంతేకాదు, తమ వాదనల కనుకూలంగా భారత ప్రజాభిప్రాయాన్ని మలుచుకోవడానికి, తమకు వత్తాసుగా నన్నే హితులిని సంపాదించుకోడానికి బాటుగాను మాటుగాను అనేక ప్రయత్నాలు చేస్తున్నారు.

భారతదేశంలోని ప్రజాతంత్ర శక్తులన్నీ ఏకకంఠంతో ఈ ప్రయత్నాల నెదుర్కోకపోతే, ఇవి ముమ్ముందు మరింత విషమరూపం ధరించగలవనడంలో సందేహం లేదు.

"స్వతంత్ర కాశ్మీరు" నినాదాన్ని ముళ్ళ రంగంమీదికి తెస్తూ, తద్వారా భారతదేశాన్ని విభజించి బలహీన పర్చాలని సామ్రాజ్యవాదులు కుట్ర పన్నుతూనే వున్నారు. పాకిస్తాన్ పాలకుల వత్తాసుతో కాశ్మీరులోయను తమ యుద్ధవ్యూహంలో కీలకమైన సైనికస్థావరంగా తయారు చేసుకోవాలని వారు కలలుకంటూనేవున్నారు.

ఆ సామ్రాజ్యవాదుల కుట్రలకు వంతపాడుతూ కాశ్మీరు విలీనీకరణను తిరగదోడాలని షేక్ అబ్దుల్లా, జయప్రకాశ్ నారాయణ్‌లు చేస్తున్న ప్రయత్నం ఎంతేనిగర్హించదగినది.

రాష్ట్రపతి రాధాకృష్ణన్, ప్రధాని నెహ్రూ, తదితర కేంద్రమంత్రులు షేక్ అబ్దుల్లాతో సమాలోచనలు - సాగిస్తున్నా, ఇంతవరకు, ఆయన ధోరణి మారినట్టు కన్పడటంలేదు.

కాశ్మీరు భారతదేశంలో అంతర్భాగం. దేశ సమైక్యతను కాపాడుకోడానికీ, దేశంలోని లౌకిక - ప్రజాస్వామిక వ్యవస్థను నిలబెట్టుకోడానికీ, దేశ భౌగోళిక సమగ్రతను సంరక్షించుకోడానికీ భారత ప్రజానీకం దీక్ష బూనాలి. తిరిగి భారతదేశాన్ని విభజించడానికి ఎట్టి పరిస్థితుల్లోనూ సమ్మతించబోమని లోకానికి చాటాలి. కాశ్మీర్ విలీనీకరణను ప్రశ్నిస్తూ జనవాక్య సేకరణ కావాలని బాకా లూదుతున్న సామ్రాజ్యవాదుల కుట్రలను, షేక్ అబ్దుల్లా - జయప్రకాశ్ కుతంత్రాలను తీవ్రంగా ఎదుర్కోవాలి.

ఈ సందర్భంలో ముఖ్యంగా కాశ్మీర్ ప్రభుత్వంపై పెద్ద బాధ్యత ఉందన్న సంగతిమరువరాదు. ప్రజాతంత్ర శక్తులు గుర్తింపజేయాలి.

కాశ్మీరులో దారిద్ర్యంతోను, నిరుద్యోగంతోను అసంతృప్తి చెంది ఆందోళన పడుతున్న సామాన్య ప్రజానీకాన్ని పాచికలుగా ఉపయోగించుకోవాలని అభివృద్ధి నిరోధక శక్తులు అనేకదురాలోచనలు సాగిస్తున్నాయి.

తమవలనే అనేక బాధలనుభవిస్తున్న భారత ప్రజానీకంతో ఖుజం ఖుజం కలిపి సుఖమయమైన జీవితంకోసం పోరాడటంద్వారానే మంచి పరిస్థితు లేర్పరుచుకోవచ్చన్న యదార్థం గమనించక, ఏ జనవాక్య సేకరణవల్లనో, ఏ 'స్వతంత్ర కాశ్మీర్' నిర్మాణంవల్లనో తమబాధలు విరగడ కావచ్చునని కాశ్మీర్ ప్రజానీకం భ్రమపడవచ్చు.

ఆ భ్రమలు నిపృత్తిచేయాలన్నా, భారతదేశంలో అంతర్భాగంగాఉన్నప్పుడే తమ భవిష్యత్తు బాగుపడుతుందనే విశ్వాసం కలిగించాలన్నా, సాదిక్ ప్రభుత్వం ప్రజోపయోగకరమైన సంస్కరణలు ప్రవేశపెట్టాలి. ప్రజల జీవితపరిస్థితులు చక్కబడటాని కవసరమైన చర్యలను వెనువెంటనే తీసుకోవాలి.

తద్వారానే ఇంటా - బయటా అభివృద్ధి నిరోధకశక్తులు సాగిస్తున్న కుట్రల నెదుర్కోవడం సాధ్యమవుతుంది.

భారత ప్రజానీకం మేలుకువగా ఉండి, కాశ్మీరుసమస్యపై ఏర్పడిన ఈ సరికొత్త ప్రమాదాన్ని అధిగమించాలి. ముఖ్యంగా షేక్ అబ్దుల్లా, జయప్రకాశ్‌ల పన్నాగాలను సకాలంలో ఎదుర్కోవాలి. దీంతోపాటు కాశ్మీరులో ఆకుట్రలను ఓడించడానికవసరమైన పరిస్థితుల్ని సృష్టించి ప్రజాభిమానం చూరగొనడానికిగాను, సాదిక్ ప్రభుత్వం సత్వరం అభ్యుదయ సంస్కరణలు అమలు పర్చాల్సిందని కూడా ఆందోళన చేయాలి.

"విచ్ఛిన్నకులను చరిత్ర క్షమించదు"

పోటీ పార్టీ వారిపై ఫ్రెంచి కమ్యూనిస్టుపార్టీ పత్రిక 'లా హ్యూమనైట్' ఖండన

పారిస్, మే 1

"విచ్ఛిన్నకారులను చరిత్ర క్షమించదు" అనే శీర్షికతో ఫ్రెంచి కమ్యూనిస్టు పార్టీ పత్రిక 'లాహ్యూమనైట్' బుధవారం ప్రకటించిన ఒక వ్యాసం, భారతదేశంలోని పోటీపార్టీవారిని తీవ్రంగా ఖండించింది. భారత కమ్యూనిస్టు పార్టీని ఈ వ్యాసం పూర్తిగా బలపరిచింది.

జీన్ కానపా రాసిన ఈ వ్యాసంలో ఇంకా ఇలా ఉంది:

"అతివాదులమని చెప్పుకొంటున్న కొంత మంది సాగిస్తున్న విచ్ఛిన్నక కార్యకలాపాలను ఇప్పటికి కొన్ని సంవత్సరాలుగా భారతకమ్యూనిస్టుపార్టీ ఎదుర్కొంటూఉంది. భారత-చైనా సరిహద్దు మరణ తరువాత ఈ దర్యలు మరింత ఎక్కువయాయి. ఈ సరిహద్దుమరణ బాధ్యత చాల వరకు చైనా నాయకులదే.

ఈ వర్గాలు భారత కమ్యూనిస్టు పార్టీకి పోటీగా ఒక బూటకపు 'కమ్యూనిస్టుపార్టీ'ని ఏర్పాటుచేసుకోవాలనే తమ దురుద్దేశాన్నింతవరకూ మచుగు పరచుకోలేదు. కొన్ని మాసాలుగా భారత కమ్యూనిస్టు పార్టీపైన, ముఖ్యంగా పార్టీ అధ్యక్షుడు కామ్రేడ్ డాంగేపై, అతి నీచమైన దూషణలు సాగించిన చైనా కమ్యూనిస్టు పార్టీ, మహా అర్భాటంగా ఈ విచ్ఛిన్నకులను ప్రోత్సహిస్తూ వచ్చింది.

ఈ వర్గాలు పార్టీ వ్యతిరేక కరపత్రాలను రహస్యంగా మంచిపెట్టడమూ, ముఖ సమావేశాలు, పార్టీపై బహిరంగంగానే దాడీ, సాగిస్తున్నాయి. ముస్లింలీగు, స్వతంత్ర పార్టీలవంటి కరడుగట్టిన అభివృద్ధినిరోధక శక్తులతో వీరు నీతి నియమం లేకుండా పొత్తుకుదుర్చుకుంటున్నారు.

పార్టీ నిర్మాణ సూత్రాలకు పూర్తిగా విరుద్ధంగా వీరు కోరిన కోర్కెలను జాతీయ సమితి నిరాకరించినందువల్ల ఈ విచ్ఛిన్నకారులూ, పార్టీనాయకత్వాన్ని ప్రజాతంత్రవ్యతిరేకంగా వ్యవహరిస్తున్నదని నిందిస్తున్నారు.

మునుపటి బ్రిటిష్ వలస ప్రభుత్వ అధికారులకు డాంగే రాసినవని ఆరోపించిన లేఖలను వీరు, పార్టీని చీలదీసే తమ కార్యకలాపాలకు ఒక ముసుగుగా ఉపయోగించుకోవడం కోసమే రంగంలోకి తెచ్చారు." అని ఈ వ్యాసం వివరించింది.

సోవియట్ దేశ కమ్యూనిస్టుపార్టీ విధానం 'ప్రావ్దా' సంపాదకీయం

మాస్కో, ఏప్రిల్ 20

"మా విజయాల గురించి అందరూ చెప్పుకొన్నప్పుడు మేము ఉలూ అనుకోంటాము: మా విజయాలకు పార్టీ అనుసరిస్తున్న లెనినిస్టు విధానమే మూలకారణం" - సోవియట్ దేశ కమ్యూనిస్టుపార్టీ విధానాన్ని గురించి వివరిస్తూ "ప్రవ్దా" సైపిదంగా వ్రాసింది.

సోవియట్ దేశ కమ్యూనిస్టు పార్టీ "మార్క్సిజం - లెనినిజం సూత్రాల ననుసరిస్తూ విభిన్న పాంథిక పరిస్థితుల్లో వివిధరకాల సమస్యలను పరిష్కరిస్తూ వచ్చింది." అని ఆ సంపాదకీయంలో వ్రాయబడింది.

కమ్యూనిజం నిర్మాణ క్రమంలో, మార్క్సు, ఏంగిల్స్‌లు ఆ నాడు ఊహించియుండని కొత్త సమస్యలు ఉత్పన్న మయ్యాయి. సోవియట్ దేశంలోనివి విజయవంతంగా పరిష్కరించింది. నవసమాజ నిర్మాణంలో ఉత్పన్నమైన కొత్త సమస్యలకు గుడ్డిగా సమాధానాలను యిచ్చే కొందరు సైద్ధాంతికులను లెనిన్ తీవ్రంగా ఖండించారు.

వర్గపోరాట దశలో, జాతీయమైన విప్లవ సిద్ధాంతమే విజయం పొందే దశలో రివిజనిస్టులు అటువంటి విప్లవ సిద్ధాంతానికి దూరమవుతూ, ఆ విషయాన్ని కప్పిపుచ్చుకొనేందుకు అర్థరహితముగా కొన్ని మార్క్సిస్టు రచనల్లోని వాక్యాలనుదేరి వాటిని హేలగా గుచ్చుతారు. "లోగడ ట్రాట్స్కీ వాదులు యిలానేచేశారు. ఇప్పుడు చైనా నాయకులు ఆ పనినే చేస్తున్నారు. కాని వర్గ పోరాటంలో యిలాంటి మసుగులన్నీ కాలిపోతాయి. చైనా నాయకులు చరిత్రను మోసపుచ్చలేరు. దాని సూత్రాలు అనుల్లంఘనీయమైనవి, చరిత్ర తన తీర్పును యిచ్చింది."

సోవియట్ దేశ కమ్యూనిస్టు పార్టీ 20 వ, 21,22 వ మహాసభలు పార్టీ, ప్రజలజీవితంలో చారిత్రాత్మక ప్రాముఖ్యాన్ని కలిగియున్నాయని "ప్రవ్దా"వ్రాసింది. మార్క్సిజానికి వ్యతిరేకమైన స్టాలిన్ వ్యక్తిఆరాధనను విమర్శిస్తూ, సంపాదకీయం, అటువంటి వ్యక్తి ఆరాధన లెనిన్ నడిపిన ప్రజలకూ, పార్టీకి వ్యతిరేకమైన విషయాలని వ్రాసింది.

సోవియట్ దేశ కమ్యూనిస్టుపార్టీ నికితా క్రుశ్చేవ్ నాయకత్వంలోని దాని కేంద్రకమిటీ, లెనిన్ బాటలకూ, మార్క్సు వాదంయొక్క ప్రమేయ దృక్పథం, విధానాలకు అనుగుణంగా నవీన చారిత్రక పరిస్థితుల్లో యద్దము, శాంతికి సంబంధించిన సమస్యలను పరిష్కరించింది, ప్రమేయయూన్ని అరికట్టడం సాధ్యమనీ, రెండు వ్యవస్థలమధ్య శాంతియుతసహజీవనం ఆర్థిక పోటీ విధానం సాధ్యమనీ, పార్శ్వత్రిక సంపూర్ణ నిరాయుధీకరణ జరపటం అవసరమనీ సోవియట్ దేశ కమ్యూనిస్టుపార్టీ రుజువు చేసింది.

"మా పార్టీ లెనిన్ సూచించిన మార్గాన్ని అనుసరిస్తున్నది" అని "ప్రావ్దా" ఉద్ఘాటించింది. "సోవియట్ దేశ కమ్యూనిస్టు పార్టీ కార్యక్రమంలో ఈ విషయం దోయతకుపుచ్చుకున్నది. సోషలిజంపు గట్టి పునాదులు వేసుకొన్న తర్వాత సోవియట్ దేశం సమస్త సోవియట్ ప్రజల సంక్షేమాన్ని పెంపొంద జేసేందుకు కమ్యూనిజాన్ని నిర్మిస్తున్నది. పార్టీ యావత్తు కార్యకలాపాలయొక్క లక్ష్యం యిదే.

గోదావరిఖని ప్రాంతంలో గాలివాన: పేదలయిండ్లకు నష్టం

గోదావరిఖని, మే 2

సింగరేణి బొగ్గుగనుల కంపెనీకి చెందిన గోదావరిఖని ప్రాంతంలో ఇటీవల 15 నిమిషాల పాటు గొప్ప గాలివీచింది. దానితోపాటుగా చినుకు బడటంతో బొగ్గుగని కంపెనీస్టోర్సు, పోలీస్ క్వేటర్స్, కొత్తగాట్టిన షాప్ బారక్స్‌పై ఆస్బెస్టాస్ షీట్ కప్పులు రేపర్లతో సహా అమాంతం ఎగిరిపోయాయి. ఇంత విపరీతమైన గాలి యీ బదేళ్ళ కాలపు జీవితంలో ఏనాడూ వూదలేదని 15 నిమిషాల గాలి కంపెనీకి 15,000 రూపాయల నష్టం గలిగించిందని స్థానికులు అందనా వేశారు.

ఇంతేగాక పేద కార్మికుల పూరిపాకలు, కొన్ని దుకాణాలుకూడా నష్టానికి గురి అయ్యాయి. అప్పుడవళక్కు స్వల్ప గాయాలతో ప్రజలు ప్రమాదంనుండి బయటపడ్డారు.

నిర్మాణంలో బిల్డింగ్ యింజనీరు తగుశ్రద్ధ వహించనివుంటే గాలికి కప్పులు ఎగిరిపుండేవి కావని అనుకుంటున్నారు. ఇళ్ళచుట్టూ కట్టిన కాంపౌండులు సిమెంటుకు బదులు మట్టి ఉపయోగించటాన, కట్టిన మూడు మాసాలకే కాంపౌండులు నేలమట్టమయేసూచనలున్నాయి.

ఉలవపాడు

ఉలవపాడు పోస్టు అండ్ టెలిగ్రాఫ్ రిక్రియేషన్ క్లబ్ ద్వితీయ వార్షికోత్సవం ఏప్రిల్ 26 న ఉలవపాడు పోస్టాఫీసు ఆవరణలో జరుపబడింది. కార్యక్రమమును కావలి పోస్టలు ఇన్‌స్పెక్టరు శ్రీ వై. రామచంద్రరావుగారు ప్రారంభించారు. ఆత్మకూరు తాలూకా సబ్ పోస్టు మాస్టరు కావలి మూడవ వర్గపోస్టు ఉద్యోగులు ఉప కార్యదర్శి అయిన శ్రీ చిగురుపల్లి భద్ర మౌళేశ్వరరావుగారు సభకు అధ్యక్షత వహించారు. చుట్టుపట్ల వుండే ఎనిమిది గ్రామములు ప్రాంచి పోస్టులనుండి కూడ సభ్యులు హాజరయ్యారు.

1964-65 సంబంధ శ్రీ కంబోతు వెంకటేశ్వర్లు కార్యదర్శిగను, బదిలయ వెంకటేశ్వర్లు కోశాధికారిగను ఏకగ్రీవంగా ఉత్తరిగి ఎన్నికయినారు, అనంతరం శేసినీచిందు జరిగింది.

పాలకొల్లు నాటికల పోటీల ఫలితాలు

పాలకొల్లు, మే 2

ఇటీవల 'సటరాజా ఆర్టు థియేటర్సు' ఆధ్వర్యాన శ్రీ ఆంజనేయ ఆర్టు థియేటర్సు శ్రీరామనవమి ఉత్సవాల సందర్భమున నాటక పోటీలు నిర్వహించినారు. బహుమతి ప్రదానోత్సవ సభకు శ్రీ బోడిశెట్టి సూర్యారావు (మున్సిపల్ వైస్ చైర్మన్) అధ్యక్షత వహించారు. శ్రీ పి. ఎస్. రాజు, శ్రీ ఈరంకి సూర్యనారాయణ, శ్రీ భమిడిపాటి శ్రీరామమూర్తి శ్రీ ఆంజనేయ ఆర్టథియేటర్స్ కార్యదర్శి శ్రీ మానెం నరసింహమూర్తి (మున్సిపల్ కౌన్సిలర్) గార్లు మాట్లాడారు. కార్యదర్శి నివేదికలో కళాకారులకు రైల్వే కన్సెక్షన్స్ యివ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.

అనంతరం న్యాయనిర్ణేతల నిర్ణయాను సారంగా గెలుపొందిన సమాజాలకు బహుమతి ప్రదానం జరిగింది.

ఉత్తమ ప్రదర్శన బహుమతి దివ్య శ్రీ అర్జునథియేటర్స్ (వీరవాసరం) వారు ప్రదర్శించిన "క్రీనీడలు"కూ (నటరాజ్ షీల్డునూ) ద్వితీయ ప్రదర్శన బహుమతి: శ్రీహరి ప్రసాద్ అర్జునథియేటర్స్ (పాలకొల్లు) వారు ప్రదర్శించిన "వెంకన్న కాపురం"కూ (షీల్డునూ) తృతీయ ప్రదర్శన బహుమతి: శ్రీ రాజ్యలక్ష్మి కళా సమితి (పాలకొల్లు) వారు ప్రదర్శించిన "వెంకన్న కాపురం"కూ (రజత పాత్ర) ఉత్తమనటుడు: వెంకన్న కాపురంలో 'వెంకన్నపంతులు' పాత్రధారి (పాలకొల్లు) శ్రీ కొంగరాపి అప్పారావుకూ, ఉత్తమ నటి: 'లేడీ ఆర్టిస్టు'లో (రాయలం) 'సరోజ' పాత్రధారిణి కుమారి కొట్టగడ్డ హేమలతకూ, ఉత్తమ హాస్యనటుడు: "తత్వం పిరాయించిందే" (రాజమండ్రి) లో 'ఆకారి అప్పన్న' పాత్రధారి శ్రీ భమిడిపాటి సుబ్రహ్మణ్యశాస్త్రికీ, ఉత్తమ సహాయనటుడు: "క్రీనీడలు" (వీరవాసరం) లో '(ప్రసాద్) పాత్రధారి శ్రీ ఎడ్లలదివాకర్‌కూ, సహాయనటి - "క్రీనీడలు" (వీరవాసరం)లో "రాధ" పాత్రధారిణి శ్రీమతి సత్యవతికీ, సహాయ హాస్య నటుడు:- "మిణుగురు పురుగులు"లో "పత్రపర" పాత్రధారి శ్రీ దొడ్డి పట్ల వీరభద్రరావుకూ, ఉత్తమ రచన:- శ్రీ మల్లాది సూర్యనారాయణ రచించిన "లోగుట్టు" కూ, ఉత్తమ దర్శకుడు - "వెంకన్నకాపురం" (పాలకొల్లు)కు దర్శకత్వం వహించిన శ్రీ హరిబాబుకూ, ఉత్తమ రంగాలంకరణ:- "లోగుట్టు" (దగ్గుబాడు) శ్రీ బసవ గజేశ్వర కార్యనిర్వాహకులికి (రజతపాత్రలు) లభించాయి. ఉత్తమ మేకప్, 'త్యాగమూర్తి' (బందరు)లో శ్రీ ఎస్. కృష్ణమూర్తికీ, ఉత్తమ సంగీత దర్శకుడు, 'లేడీఆర్టిస్ట్' (రాయలం)లో శ్రీరామరావుకూ, (రజితపతకములు) యివ్వారు. ఇవి శ్రీ మానెం నరసింహమూర్తి వివరించారు.

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ చట్టం సవరించడానికి రాష్ట్ర మంత్రిపర్గ నిర్ణయం

హైదరాబాద్, మే 2

మోటారు వాహనాలపై కార్పొరేషన్ పన్నులు రద్దు చేయడానికి వీలుగా హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ చట్టాన్ని సవరించడానికి ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గం నేడిక్కడ నిర్ణయించింది.

మోటారు వాహనాల చట్టం గత సంవత్సరం ఎత్తివేయబడింది. మోటారు వాహనాల పన్నును ప్రభుత్వమే నేరుగా వసూలుచేసి, మున్సిపాలిటీలకు నష్టపరిహారం చెల్లించడానికి ప్రభుత్వం అంగీకరించింది. ప్రభుత్వం తలపెట్టిన సవరణ ప్రకారం, నగర జనాభానుబట్టి తలకు 30 నయాపైసల వంతున కార్పొరేషన్‌కు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించుతుంది.

పబ్లిక్ సర్వీస్ కమిషన్ కొత్త సభ్యుడు

శ్రీ హెచ్. రామలింగారెడ్డి (అడ్వొకేట్)ని ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సభ్యుడుగా ప్రభుత్వం నియమించనున్నట్టు అధికారయుతంగా తెలియవచ్చింది.

(వి. వి.)

హరిజన, గిరిజనులకు ప్రభుత్వ భూముల కేటాయింపు

కేరళ ప్రభుత్వ నిర్ణయం

కొట్టాయం, మే 2

కొట్టాయం జిల్లాలో ప్రతిగ్రామంలో లభ్యమయ్యే ప్రభుత్వ పోరంబోకు భూములలో 25 శాతాన్ని భూమిలేని షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగల ప్రజల కివ్వడానికి కేరళ ప్రభుత్వం నిర్ణయించినట్టు నేడొక పత్రికా ప్రకటన వెలువడింది.

విశాలాంధ్ర కార్యాలయంలో మే దినోత్సవం

విజయవాడ, మే 1

విశాలాంధ్ర కార్యాలయంలో మే దినోత్సవం అత్యుత్సాహంగా జరిగింది.

కమ్యూనిస్టు నాయకులు శ్రీ వండ్రరాజేశ్వరరావుగారు ఎర్రజెండా ఎగురవేస్తూ సోవియట్ ధ్యేయం సాధించడానికి కార్మికవర్గ ఐక్యత అవసరమని ఉద్బోధించారు.

పట్టణంలోని పెక్కుమంది కమ్యూనిస్టు కార్యకర్తలు, కార్మికులు ఉత్సాహంగా వచ్చి యీ వుత్సవంలోపాల్గొన్నారు.

పిప్పర యువశ్రీ నాటక పరిషత్ పోటీ ఫలితాలు

పిప్పర, మే 2

పిప్పర యువశ్రీ నాట్యమండలివారి ఆధ్వర్యమున శ్రీరామనవమి సందర్భమున నాటక పోటీలు నిర్వహింపబడినవి. ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీ అధ్యక్షులు శ్రీ వసుసూర్యచంద్రరావుగారు ప్రారంభోత్సవంచేశారు. సభకు తాడేపల్లిగూడెం సర్కిలు ఇన్‌స్పెక్టరు శ్రీ శివరావుగారు అధ్యక్షత వహించారు.

యువశ్రీ నాట్యమండలి అధ్యక్షులు శ్రీ తుమ్మలపల్లి సత్యనారాయణమూర్తిగారు పోటీలో పాల్గొనుటకు వచ్చిన కళాకారులకు స్వాగతం యిచ్చారు.

శ్రీ తుమ్మలపల్లి వీరభద్రరావుగారు విజేతలకు బహుమతుల నందించారు. కార్యకర్త శ్రీ ముదునూరి వెంకట్రామరాజుగారు అతిథులకు వందన చెప్పారు.

1. ఉత్తమ ప్రదర్శనం: "మిణుగురు పురుగులు" శ్రీకారదా ఆర్టుథియేటర్సు భీమవరం (శ్రీ తుమ్మలపల్లి మంగయ్య స్మారక నటరాజ షీల్డు)

2. ఉత్తమ ద్వితీయ ప్రదర్శనము: "నాయిల్లు నాదేశం" రవీంద్ర ఆర్ట్సు - వీరవాసరం (నటరాజషీల్డు శ్రీ కొల్లేపర కోటేశ్వరరావు సోదరులు)

3. ఉత్తమనటుడు 'నాయిల్లు నాదేశం'లో మోహన్‌పాత్రధారి శ్రీ కె. గంగాధరశర్మ (శ్రీ నడింపల్లి సత్యనారాయణరాజుకు రజత పాత్ర.

4. ఉత్తమ హాస్య నటుడు: 'దీపపుడగులు' లో కార్యదర్శి పాత్రధారి శ్రీ టి.నూరి, (శ్రీ కశారి ఒలరామరాజుగారజతపాత్ర.)

5. ఉత్తమరచన: 'మిణుగురుపురుగులు' శ్రీ కె. భాస్కరరావు - భీమవరం, (శ్రీ కొల్లేపర రామకృష్ణారావు-రజత పాత్ర.)

6. ఉత్తమ సహాయ నటుడు: 'వెంకన్న కాపురం'లో ప్రకాశం పాత్రధారి, శ్రీ టి. గుడుమూర్తి, (ఇందుకూరి బక్కయ్య మెమోరియల్ రజత పాత్ర.)

7. ఉత్తమ రంగాలంకరణ: 'యథార్థం' కె. ఎస్. ఎస్. బాబు ఆర్టు థియేటర్సు - పాలకొల్లు, (శ్రీ యలమర్తి విశ్వనాథం సోదరుల రజత పాత్ర.)

8. ఉత్తమ దర్శకత్వము వెంకన్నకాపురం కళాప్రపూర్ణ ఆర్ట్సు థియేటర్సు ఏలూరు.

పోటీలలో పాల్గొనిన ఏనటీ ఉత్తమ స్థాయినందుకొనలేని కారణమున ఎవరినీ ఉత్తమనటిగా ప్రకటించలేదు. కుమారి సి. హెచ్. జేబీ, శ్రీమతి వరలక్ష్మిగారలకు శ్రీ తుమ్మలపల్లి చినవీరభద్రరావు, శ్రీ లచ్చిరెడ్డి గున్నయ్యగారలచే రజత పాత్రలు ప్రత్యేక బహుమానముగా ఇవ్వబడినవి. ఇవికాక 18 రజత పతకములు ప్రత్యేక బహుమానములుగా ఇవ్వబడినవి. జనగణమన గానముతో సభలు ముగిశాయి.

నాకు 6 గురికి ప్రత్యేక బహుమతులు యివ్వబడ్డాయి.

న్యాయనిర్ణేతలుగా 'కవిబ్రహ్మ' శ్రీ ఆంధ్ర శేషగిరిరావు, శ్రీ భమిడిపాటి శ్రీరామమూర్తి, శ్రీ ముదునూరి వెంకటరాజు వ్యవహరించారు.

"భారత - పాకిస్తాన్‌ల రక్షణ అవిభాజ్యం"

పత్రికా విలేకరుల ప్రశ్నలకు షేక్ అబ్దుల్లా సమాధానం

న్యూఢిల్లీ, మే 2

భారత-పాకిస్తాన్‌ల రక్షణ అవిభాజ్యంగా తాను భావిస్తున్నానని, శాంతి నెలకొల్పని కాశ్మీర్ విలీనీకరణ నిష్ప్రయోజనమని షేక్ అబ్దుల్లా నేడు పత్రికా విలేకరులతో అన్నారు.

యూనియన్ హోం మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందాతో సుదీర్ఘ సంభాషణల అనంతరం పత్రికా విలేకరులతో మాట్లాడుతూ శ్రీ షేక్ అబ్దుల్లా, ఇండియా - పాకిస్తాన్‌ఉపఖండస్నేహ సౌహార్దాలను నెలకొల్పే ఏ మార్గాన్నయినా కాశ్మీరప్రజ ఆమోదిస్తారనీ, భారత యూనియనులో కాశ్మీర్ చేరిందన్నమాట పెద్ద అంత ప్రాముఖ్యం కలదిగాదనీ అన్నారు.

కేంద్ర నాయకులతో తాను కాశ్మీర్ విలీనీకరణ సమస్య గురించి మాట్లాడనే లేదన్నారు.

"ఇండియా - పాకిస్తాన్‌లమధ్య సుహృద్వాతావరణం కలిగించేటందుకు నా కృషీ, ప్రాణమున్నంత వరకు దానిని సాగిస్తాను."

విలీనీకరణ గురించి ఏమంటారని ఒక విలేకరి ప్రశ్నించగా ఆయన కన్ను మన్నారు.

"ఇక్కడున్న పెద్దమనుష్యుల కొందరికి విలీనీకరణం అనేమాట ఒక పిడిగా తయారయినట్లుంటే మీ ఆలోచనలనుస్పృశిస్తుగుహూండడం ఒక అలవాటయిపోయింది."

తను అంతకన్న ఉన్నతమైనగమ్యంతో పనిచేస్తున్నానన్నారు. ఇండియా పాకిస్తాన్‌ల నడుమ సహృదయభావాలను ఏర్పరచేందానుదేనినయినా కాశ్మీరీలు ఆమోదిస్తారనీ, స్వార్థం చూసుకోరనీ ఆయన అన్నారు.

ఇండియా, పాకిస్తాన్‌లు నష్టపడితే కాశ్మీర్ సుఖశాంతుల ననుభవించలేదనీ, నిజానికి ఇండియా పాకిస్తాన్‌ల రక్షణను విడివిడిగా ఆలోచించనేరదని తన భావమని ఆయన అన్నారు.

ఇండియా - పాకిస్తాన్ సంబంధాలలో కాశ్మీర్ సమస్య చాల బాధకరమని షేక్ అబ్దుల్లా అన్నారు.

కేంద్రనాయకులకో చర్చల పలితంగా భారత - పాకిస్తాన్‌లమధ్య సత్సంబంధాల సమస్య కేదన్నా పరిష్కారమార్గం లభించిందా యన్న ప్రశ్న కాయన ఇల్లా అన్నారు:

"ఈ పరిష్కారం ఏఒక్కరి చేతుల్లోనూ లేదు. గారడీ వాడి లాగ బుట్టలోంచి తీసి చూపడం సాధ్యమయ్యేదేం కాదు."

ఢిల్లీ సంభాషణలతో తన పని పూర్తవుతుందని తా ననుకోవడం లేదని శ్రీ అబ్దుల్లా అన్నారు. తాను ఆ పని మానవలసుకోలేదనీ, చివరకు సాధించగలననే విశ్వాసం వున్నదనీ అన్నారు.

జనగణమనితి సమావేశంలో కాశ్మీర్ సమస్య దర్శకరావడం గురించి మాట్లాడుతూ ఇండియా పాకిస్తాన్‌ల మధ్య స్నేహం ఏర్పడగల విధంగా అనువయిన దృక్పథాన్ని అవలంబించవలసిందిగా తాను భారత ప్రతినిధి శ్రీ ఎం. సి. చాగ్లాతో చెప్పనన్నాడు.

నిన్నటి రోజున తన్ను చూడవచ్చిన పాకిస్తాన్ హైకమిషనరుకు కూడా సలహా ఇచ్చారా అని అడగగా, "ఇచ్చాను, ఇది ఏకపక్ష మంతాకాదు. ఇరుపక్షాలూ దానికై కృషి చేయాలన్నారు.

మరల విలీనీకరణను గురించి ఎత్తుకొని ఆయన ఇలా అన్నారు:

"విలీనీకరణం అన్నది ఒకగమ్యాన్ని సాధించేటందుకు తీసుకొన్న ఒక మంజా తప్ప అదే గమ్యమేంకాదు. మనం గమ్యాన్ని మరవద్దు, ఓర్పుకోల్పోవద్దు."

ఇండియాలో కాశ్మీర్ విలీనం కావాలని ఒకప్పుడు మీరే చెప్పాడగాదాయని ఒక విలేకరి ప్రశ్నించగా ఆయన ఇలా అన్నారు:

"ఔను అన్నాను. అయితే దానివలన శాంతి లభించడంలేదు. ఇంక దాని ప్రమోజనం ఏమిటి?"

కాశ్మీర్‌లో విస్తృత భాగాలను చైనా, పాకిస్తాన్‌లు ఆక్రమించుకోవడంమీద మీ అభిప్రాయం ఏమిటన్న ప్రశ్నకు షేక్‌అబ్దుల్లా ఇల్లా అన్నారు:

"మనం చర్చిస్తున్నదానికీ దీనికీ సంబంధం ఏమిటి?"

మరికొంచెం నొక్కి అడిగినప్పుడు ఆయన ఇల్లా అన్నారు:

"పాకిస్తానూ, ఇండియా తగువులాడుకుంటున్నాయి గనక పైవాళ్ళు దాని నుపయోగించుకొంటున్నారు."

ఆక్రమణదారుల తొలగింపు నిలుపుదల

కేరళ ప్రభుత్వం తాత్కాలికాదేశాలు

త్రివేంద్రం, మే 2

పంటాలోయ భూములనుంచి ఆక్రమణదారుల కుటుంబాలు 300 ను తొలగించడానికై జారీచేసిన ఆజ్ఞలను తాత్కాలికంగా నిలుపు చేస్తూ కేరళ ప్రభుత్వం ఆదేశించింది.

వస్తున్నది వర్షాకాలం అనీ, వర్షాలలో పైకుటుంబాలు ఇబ్బందులకు గురికాగలవనే శంకతో తాము మొదటి ఆజ్ఞలనుతాత్కాలికంగా ఉపసంహరించు కొన్నామనీ ప్రభుత్వోద్యోగి అన్నారు. అయితే, అదేపులో కొత్తవారు వచ్చి ఆక్రమించడానికి ఏ విధంగానూ అనుమతింపబోమని చెప్పారు.

తూర్పు పాకిస్తాన్ నుంచి వచ్చే శరణార్థులకు పునరావాసపనులు కలిగించేటందుకు అంగీకరించిన ఇంధ్ర రాష్ట్రాలకు సహాయమంత్రి శ్రీ పి.సి. సేన్ తన కృతజ్ఞతలు చెప్పారు.

పార్లమెంటు సభ్యుల ప్రకటన

(1 వ పేజీ తరువాయి)

సమస్యలను ఒకే మూసలోపోసి, అన్ని సమస్యలూ ఒకే పద్ధతిలో నిర్ణయించుటకు పూనుకుంటే ఆశాభంగానికి దారితీస్తుంది. రాజ్యాంగం అంగీకరించిన కాశ్మీర్ విలీనీకరణను, వాస్తవాలను గురించి తెలిసినవారు మరచిపోవటం అసంభవం.

"స్వయంనిర్ణయ హక్కుని గురించి మాట్లాడుతూ నాగ ప్రజలకు స్వయంనిర్ణయ హక్కు యివ్వాలని చెప్పినట్లు తెలుస్తోంది. మాటలకంటే ప్రదానశత్రువు ప్రపంచంలో మరొకటి లేదు. కాశ్మీరు విషయంలో స్వయంనిర్ణయాధికారం ఉండాలనే వారికి ఆ మాటల అర్థం తెలుసా? ప్రజాప్రతినిధులచే పరిపాలింపబడుతున్న ప్రజాస్వామిక దేశంలో, దేశంలోని ఒక భాగానికి స్వయం నిర్ణయహక్కు ఉండాలని ప్రసంగించటం, అసాధ్యమైన దానిని గురించి ప్రసంగించటమే.

"టాంటాయి, టీహార్‌ల విషయంలో మాదిరిగానే కాశ్మీర్ విషయంలో కూడా స్వయంనిర్ణయ హక్కును గురించి యింక మాట్లాడవలసిన పనిలేదు. స్వయం నిర్ణయ హక్కుని గురించి మాట్లాడేవాడు, న్యాయశాస్త్రం, రాజ

విశ్వవిద్యాలయ పరీక్షాఫలితాల పరిశీలనకు కమిటీ నియామకం

శ్రీ సుందరయ్య అధ్యక్షతన

హైదరాబాద్, మే 1

మూడు విశ్వవిద్యాలయాల పరీక్షా ఫలితాలను పరిశీలించి తగు చర్యలను సిఫారస్ చేయడానికి ప్రభుత్వం 14 మంది సభ్యులుగల కమిటీని నియమించింది.

ప్రతిపక్ష నాయకుడు శ్రీ పి. సుందరయ్య ఈ కమిటీకి చైర్మన్. "విశ్వవిద్యాలయాలలోని పరీక్ష ప్రమాణాలు, ఫలితాలలోని తారతమ్యాలను గురించి యీ కమిటీ విచారణ జరుపుతుంది.

విద్యామంత్రి శ్రీ పి. వి. జి. రాజు యీ దినం యిక్కడ ఈ విషయాన్ని ప్రకటిస్తూ, మూడు విశ్వవిద్యాలయాల ప్రతినిధులతోనూ, అనధికార విద్యావేత్తలతోనూ, యం.యల్.ఎ.లతోనూ ఒక కమిటీని నియమించాలని ప్రభుత్వం కొంతకాలంనుండి ఆలోచిస్తూ వున్నదని అన్నారు.

ఈ సమస్య ముగ్గురు వైస్ ఛాన్సలర్ల సమావేశంలో చర్చింపబడిందనీ, మూడు విశ్వవిద్యాలయాలలోని పరీక్షా ప్రమాణాలను గురించి ముఖ్యంగా పరిశీలించడానికి ఒక కమిటీని నెలకొల్పడానికి వారు అంగీకరించినారనీ, ఆయన అన్నారు.

ఈ కమిటీలోని సభ్యులు:

ప్రతిపక్ష నాయకుడు శ్రీ పి. సుందరయ్య (చైర్మన్), ఇ. అయ్యపురెడ్డి, టి. వి. రావు, టి. హనుమగ్రీవరావు, (యం. యల్. సి. లు), వి. వి. రాఘవాచారి, వి. నరసింగరావు (యం. ఎల్. సి. లు), ఆంధ్ర, శ్రీ వెంకటేశ్వర, ఉస్మానియా విశ్వవిద్యాలయాల నుండి తలా ఒక ప్రతినిధిని, యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్ తరపున ఒక సభ్యుడు, లక్ష్మణరాజు సుబ్బారావు, శ్రీమతి అనసూయ రమణారెడ్డి, ఫజల్ రహమాన్ (మాజీ డి. వి. ఐ.), (పైవారందరూ సభ్యులు) చైర్మన్ అండ్ పబ్లిక్ ఇన్‌స్ట్రక్షన్ (సెక్రటరీ).

విశ్వవిద్యాలయ విద్యకూ, విశ్వవిద్యాలయ పరిపాలనకూ సంబంధించిన అన్ని విషయాలనూ యీ కమిటీ పరిశీలిస్తుంది. ముఖ్యంగా ఈ క్రింది విషయాలు పరిశీలింపబడతాయి: 1. బోధన ప్రమాణాలు 2. విద్యార్థులను చేర్చుకొనే ప్రమాణాలు 3. సిలబస్‌లను ఏర్పరచడంలో, పాఠ్యగ్రంథాలు నియమించడంలో, పరీక్ష పత్రాలు తయారు చేయడంలో, జవాబులకు మార్కులు యివ్వడంలో అనుసరింపబడుతున్న ప్రమాణాలు (4) (ఎ) ప్రమాణాలు మెరుగుపరచడానికి సూచనలు (బి) రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలలో సమానత్వం వంటిది నెలకొల్పడం.

విస్తృతి

ఈ కమిటీ యీ కింది సమస్యలను కూడా పరిశీలిస్తుంది: (1) మూడు విశ్వవిద్యాలయాల పరిపాలనా విషయాలను పరిశీలించి సూచనలను తగు సవరణలు చేయడానికి సూచనలు చేయడం (2) ప్రభుత్వానికీ, కావన సభలకూ, విద్యాసంస్థలకూ, మధ్యగల సంబంధాలను పటిష్టపరిచి ఆదర్శ పరిస్థితులను నెలకొల్పడానికి సూచనలు చేయడం (3) విశ్వవిద్యాలయాల చట్టాలకు తగు సవరణలు సూచించడం (4) కొత్త విశ్వవిద్యాలయాలు స్థాపించే అవకాశాలను దృష్టిలో పెట్టుకొని విశ్వవిద్యాలయ విద్యా భవిష్యత్తును గురించి విస్తృత సూచనలు చేయడం (5) క్రమ శిక్షణకూ జాతి నిర్మాణ కృషికీ సంబంధించిన విషయాలమీద సిఫారసులు చేయడం.

ఒక సంవత్సరంలోపల కమిటీ నివేదిక సమర్పిస్తుంది. ఒక పూర్తికాలం పనిచేసే సెక్రటరీని, తగు సిబ్బందిని యీ కమిటీకి త్వరలోనే నియమిస్తారు.

17 వ సవరణ బిల్లుపై చర్చకు పార్లమెంట్ ప్రత్యేక సమావేశం

న్యూఢిల్లీ, మే 1

అవసరమైనన్ని పోట్లు రానందున యీ వారంలో లోక్‌సభలో ఓడిపోయిన రాజ్యాంగం 17 వ సవరణ బిల్లును చర్చించి ఆమోదించడానికి యీ నెలాఖరులో కొద్ది రోజులపాటు పార్లమెంటు ప్రత్యేక సమావేశం జరుగుతుంది.

ఈ బిల్లును (19 వ సవరణగా కొత్త రూపంలో) యిదే సమావేశంలో మళ్ళీ ప్రవేశపెట్టరాదని ప్రభుత్వం నిర్ణయించిందని పార్లమెంటరీ వ్యవహారాలమంత్రి శ్రీసత్యనారాయణ ఉభయసభలకూ తెలియజేసినాడు. దీనిలోనం ప్రొసీజర్ నియమాలను తాత్కాలికంగా రద్దు చేయవలసిందిగా కోరడం సముచితంకాదని ప్రభుత్వం భావించింది.

రాజ్యసభలో కమ్యూనిస్టు నాయకుడు శ్రీ భూపేష్‌గుప్త ఒక ప్రత్యామ్నాయం ప్రతిపాదించి బిల్లును ముందు రాజ్యసభలో ప్రవేశపెట్టి, తరువాత లోక్‌సభకు సంప్రదిస్తున్నారు, కానీ, ఇది మంత్రికి సమ్మతం కాలేదు.

కాశ్మీరు సమస్య

ప్రత్యేక సమావేశం జరపడాన్ని శ్రీ దయా భాయ్‌పటేల్ (స్వ.) వ్యతిరేకించి, ప్రస్తుత సమావేశం అంతమైన వెంటనే చాలామంది సభ్యులు విదేశ ప్రయాణాలకు ఆహ్వానాలు అంగీకరించినారనీ, సభా పునస్సమావేశానికి బద్ధితమైన తేదీ యింకా నిర్ణయం కాలేదనీ, మే 27 న కానీ, 28 న కానీ వుండవచ్చునని శ్రీ సత్యనారాయణ నిన్న తెలియ జరిచినారు.

కాశ్మీరు పర్యవసానాలమీద చర్చ జరిపే అవకాశం కావాలని కొంతమంది సభ్యులు కోరినట్లు, యీ ప్రత్యేక సమావేశం సభ్యులకు ఆ అవకాశం కలిగించవచ్చు "ప్రత్యేక సమావేశం ద్వారా ఒక దెబ్బలో రెండుపక్షులు మరణ"యని మంత్రి అన్నారు. ప్రత్యేక సమావేశంలో కొన్ని అత్యవసర బిల్లులుకూడా రావచ్చునని ఆయన సూచించినారు.

ప్రస్తుత సమావేశంలోనే కాశ్మీరుపై చర్చ జరగాలనీ, అవసరమైతే సమావేశాన్ని మరి రెండు రోజులు పొడిగించి, నెహ్రూ, అబ్దుల్లా సమావేశం ముగిసిన తర్వాత ప్రజల మనస్సులను ఆవరించనయి ముఖ్య సమస్యమీద తమ ఆలోచనల ధోరణి గురించి శ్రీ నెహ్రూ తెలియజేయగల అవకాశం కలిగించాలనీ, ముగ్గురు ప్రతిపక్ష సభ్యులు శ్రీ యస్. యం. బెనర్జీ, శ్రీ ప్రకాష్ వీరభద్ర (పీ. డి. ఎఫ్ రూ ఇండిపెండెంట్లు) శ్రీ ఆర్. వి. బాబే (జన.) అన్నారు.

బొకారో ఫ్యాక్టరీకి రష్యా సహాయం

అమెరికావర్గాల అక్కసు

వాషింగ్టన్, ఏప్రిల్ 2

భారత దేశంలో నిర్మించబడే బొకారో ఉక్కు కర్మాగారానికి సోవియట్ సహాయ ప్రతిపాదన సమస్యపై వ్యాఖ్యానించడానికి అమెరికా విదేశాంగశాఖ అధికారి ఒకరు నిరాకరించారు.

నిన్న యిక్కడ జరిగిన పత్రికా గోష్ఠిలో ఒక విలేకరి యీ విషయం ప్రస్తావించగా కామా విషయం వ్యాఖ్యానించాల్సిందేమీ లేదని ఆ అధికారి అన్నారు.

జనాంతికంగా, ప్రయివేటు సంభాషణల సందర్భంలో మాత్రం అమెరికన్ అధికారులు యీ ప్రతిపాదన పట్ల తమ ఆందోళనను వ్యక్తం చేయకుండా వుండలేకపోతున్నారు.

గతంలో అమెరికా ప్రభుత్వం యీ కర్మాగారం నిర్మించేటందుకు మూడు కొట్టింది. అయితే, గత సంవత్సరంకాంగ్రెస్, అమెరికా పార్లమెంటు) కొన్నివిషయ వరతులు పెట్టడంతో ప్రతిపాదన విరమింద బడింది.

అమెరికా కాంగ్రెస్‌లో తమ ప్రభుత్వం చేసిన ప్రతిపాదనను ప్రభావంగా అడ్డగించిన విలియం యస్. బ్రూమ్‌ఫీల్డ్ అనే ఆయన సోవియట్ యూనియన్ చేసుకున్న యీ తాజా నిర్ణయం పరిణామంగా తన పూర్వ వైఖరిలో యెలాంటి మార్పు లేదనీ, బొకారో కర్మాగారానికి అమెరికా సహాయపడడం తప్పనే తానీనాటికి అభిప్రాయపడుతున్నానని అన్నారు.

"సోవియట్ యూనియన్ తన డబ్బు తగలేసుకుంటానంటే. ఎనకెందుకు అభ్యంతరం?"అని ఆయన కసిగా అన్నారు.

భారతదేశంలో ప్రస్తుతం ఉన్న ఉక్కు కర్మాగారాలు పూర్తిగా వినియోగం కావడం లేదనీ, బొకారోకు అవసరమైన ముడి సరుకు సరఫరా కాదనే తన విశ్వాసాన్ని ప్రాయసని ఆయన అన్నారు.

క్రిమియాకు కృశ్చేవ్, బెన్ బెల్లాల పయనం

మాస్కో, మే 2

సోవియట్ ప్రధాని కృశ్చేవ్ ఆల్జీరియా అధ్యక్షుడు బెన్ బెల్లా నేడుదయం మాస్కోనుండి క్రిమియా బయలుదేరారని టాస్ వార్తా సంస్థ ప్రకటించింది.

మాస్కో విమానాశ్రయంలో వారికి ప్రభుత్వ ఉపప్రధానులు ఏ. మికోయాన్, ఏ. కోసిగిన్ సోవియట్ కమ్యూనిస్టుపార్టీ కేంద్రకమిటీ కార్యదర్శి మైఖేల్ సుస్లోవ్‌లు వీడ్కోలు ఇచ్చారు.

ప్రస్తుతం బెన్‌బెల్లా సోవియట్ యూనియన్‌లో పర్యటిస్తున్నారు.

కలకత్తా రేవులో పనిచేసే 8 వేలమంది గుమాస్తాల ప్రదర్శన

చౌదరి కమిషన్ సిఫారసులు అమలు జరుపమని కోరుతూ

కలకత్తా, మే 1

ప్రమోషన్ల విషయంలో జీతాలయ కమిటీ. చౌదరి కమిషన్ సిఫార్సులను అమలు చరప వలసినదిగా కోరుతూ కలకత్తా రేవు కమిషనర్ కార్యాలయంలో పనిచేసే 8 వేల మంది గుమాస్తాలు ఆ యా కార్యాలయ విభాగాల ముందు నేడు ప్రదర్శనలు జరిపారు.

కలకత్తా రేవు శ్రామిక సంఘం ఈ ప్రదర్శనలను నిర్వహించింది.

1957 నుండి అమలుజరపవలసిన ఈ సిఫారసులను అమలు జరపకపోవడం మూలంగా ఎక్కువమంది లోయర్ డివిజన్ గుమాస్తాలకు ప్రమోషన్లు లేకుండా పోయి నాయని శ్రామిక సంఘ ప్రకటన పత్రికల వారికి తెలియజేశారు.

న్యూఢిల్లీ, మే 1

బోనస్ రిపోర్టుమీద ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా శ్రీమోరా తుదిరూపం యివ్వడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని కేంద్ర కార్మికమంత్రి శ్రీ డి.సంజీవయ్య, ఆ మంత్రిత్వ శాఖకు సంబంధించిన పార్లమెంటు సభ్యులతో సంప్రదింపులకు తెలియజరిచినారు.

లిస్బన్‌లో 'మే' డే ప్రదర్శకులపై పోలీసు కాల్పులు

ఒకరి మృతి

లిస్బన్, మే 2

లిస్బన్‌లో మే దినోత్సవ సందర్భంలో జరిగిన ప్రదర్శనపై పోలీసులు తుపాకులు కాల్చి ఒకరిని పొట్టనపెట్టుకున్నారు. మరొకరు గాయపడి హాస్పిటల్‌లో వున్నారని అధికారులు తెలియచేశారు.

కాల్పులు ఎందుకు జరిపారో కారణం వెంటనే తెలియలేదు.

సెంట్రల్ స్క్వేర్‌లో చేరిన మూడు వేల మంది ప్రదర్శకులను సాయుధులైన పోలీసులు వచ్చి చెదరగొట్టారు.

జపాన్‌లో లాఠీచార్జి

టోకియో, మే 1

జపాన్‌లో ప్రదర్శకులపై పోలీసులు లాఠీచార్జీ జరిపారు.

టోకియో, ఓస్కా, న్యోటోలలో జరిగిన ఘర్షణల సందర్భంలో మొత్తం 8 మందిని అరెస్టు చేశారు.

టోకియోలో 500 మంది విద్యార్థులు సర్పనృత్యం చేస్తూ ప్రదర్శనలు జరిపారు.

ఓస్కాలో 6 గురు ప్రదర్శకులకు గాయాలు తగిలాయి. అయిదుగురిని అరెస్టు చేశారు.

న్యోటోలో 1000 మంది విద్యార్థి ప్రదర్శకులను అడ్డగించిన ఫలితంగా పోలీసులకూ, వారికి ఘర్షణ జరిగింది.

బందరులో మే దినోత్సవం

బందరు, మే 2

బందరులో ఆంధ్ర టైంటిఫిక్ కంపెనీ యూనియన్, ఆర్. టి. సి. యూనియన్, ప్రెస్ వర్కర్సు యూనియన్, సిసి ఎంప్లాయీస్ యూనియన్‌ల మెడికల్ వర్కర్సు యూనియన్ల ఆధ్వర్యాన ఆర్. టి. సి. యూనియన్ ఆఫీసుపక్క నుండి పూరేగింపు జరిపి బందరు టవున్ హాలులో బహిరంగ సభ జరిపారు.

సభకు డాక్టరు యం. పద్మనాభరావుగారు అధ్యక్షత వహించారు. అధ్యక్షులు, ఆంధ్ర టైంటిఫిక్ కంపెనీ వర్కర్సు యూనియన్ అధ్యక్షులు శ్రీ జి. వి. సుబ్బారావుగారు కార్మిక సమస్యలు, కార్మికోద్యమం, మే దినోత్సవ ప్రాముఖ్యం, బస్కార్మికుల పోరాటావశ్యకత గురించి ప్రముఖోపన్యాసం యిచ్చారు. ఆర్థిక సమస్యలతోపాటు కార్మికులు రాజకీయంగా గూడ అభివృద్ధినపుడే కార్మిక సమస్యల పరిష్కార మార్గాన్ని అందుకోగలదని అన్నారు.

ప్రెస్ వర్కర్సు యూనియన్ తరపున రంగదాసుగారు మాట్లాడిన విదవ టవున్ కమ్యూనిస్టు నాయకులు యమ్. శ్రీహరిరావుగారు కార్మికోద్యమం అభివృద్ధి గురించి మాట్లాడుతూ సంఘటిత కార్మికోద్యమాన్ని నిర్మించవలసినదిగా విజ్ఞప్తి చేశారు.

ఈనాటి కార్మిక సమస్యల పరిష్కారానికి చైతన్యవంతులున సంఘటిత కార్మికోద్యమ నిర్మాణావశ్యకత ఎంతైనా ఆవశ్యకమని అధ్యక్షులు సభను ముగిస్తూ విజ్ఞప్తి చేశారు.

పార్టీకంటే వ్యక్తులు అధికులా?

శ్రీ గోవిందన్ నాయర్ సూటిప్రశ్న

క్విలన్, మే 1

జాతీయ సమితిచే సస్పెండు చేయబడిన వారిలో కొంతమంది అసంతృప్తిగల విధానాలు, కమ్యూనిస్టు ఉద్యమాన్ని చీల్చటానికి జరిగే అంతర్జాతీయ కుట్రలో భాగమేనని కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కార్యదర్శి వర్గ సభ్యులు శ్రీ ఎ. ఎస్. గోవిందన్‌నాయర్ నేడిక్కడ అన్నారు. పార్టీకంటే వ్యక్తులు అధికులా? అని ఆయన ప్రశ్నించారు.

క్విలన్ జిల్లా కమ్యూనిస్టు సమితి అధ్వర్యాన జరిగిన మే దినోత్సవ సభలో శ్రీ నాయర్ ప్రసంగిస్తూ ఇంకా ఇలా అన్నారు:

ప్రారంభ దినాల నుండి దానిలో పాల్గొంటూ వచ్చిన ప్రముఖులు శ్రీ నంబూద్రిపాద్, శ్రీ గోపాలన్ గారలు. వీరు జాతీయ మితికి వ్యతిరేకంగా "పెద్ద ఉద్యమాన్ని" ప్రారంభించడం విచారకరమని శ్రీ గోవిందన్‌నాయర్ అన్నారు.

"అన్ని రాజకీయ పార్టీలలోను విభేదాలు తలెత్తటం సహజమే. చర్చల ద్వారా వాటిని పరిష్కరించటం సరియైన విధానం. అంతేకాని పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పూనుకోవడం తగదు.

వచ్చే అక్టోబరులో పార్టీ మహాసభ జరుగనున్నది. వీరు తమ అభిప్రాయాలను ప్రచారం చేసుకొనేందుకు అనేక అవకాశాలు ఇవ్వబడ్డాయి. ఇంతలోనే శ్రీ నంబూద్రిపాద్, ఆయన అనుయాయులు తాము ప్రస్తుతం అవలంబిస్తున్న విధానాన్ని ఎందుకు చేపట్టినట్లూ అసలు సమస్యలపై చిన్నదే. పార్టీ గొప్పదా లేదా ఉన్నత స్థానంలో ఉన్న వ్యక్తి గొప్పా?

"ఈ సంవత్సరం మే దినోత్సవానికి చాలా ప్రాముఖ్యత ఉన్నది. పటనా సరంపరలు అనేక అదనపు బాధ్యతలు, బరువులు పార్టీపైన, పార్టీశ్రేణులపైన ఉన్నవి. అందువేత ఈసమయంలో అందరు ఏకతాటిపై నిలబడి పార్టీని విచ్ఛిన్నంచేసే ప్రయత్నాలన్నిటినీ వమ్ము చేయండి" అని శ్రీ గోవిందన్ నాయర్ విజ్ఞప్తి చేశారు.

జాతీయసమితి నిర్ణయాలకు ఆమోదం

బందరు కమ్యూనిస్టుకమిటీ తీర్మానం

బందరు, మే 2

బందరు పట్టణకమ్యూనిస్టుకమిటీ శ్రీ కె. సుబ్బారావుగారి అధ్యక్షతను ఏప్రిల్ 30 న సమావేశమై భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయసమితి చేసిన తీర్మానాలను బలపరుస్తూ తీర్మానించాడు. పార్టీని చీల్చి పోటీ పార్టీ స్థాపనకు జరిపే చర్యలలో భాగంగానే ఆ సమావేశం ముందు వాకౌట్ చేసిన 32 మందిపై తీసుకొన్న క్రమశిక్షణా చర్యలను ఆమోదించారు. ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు కౌన్సిల్ ఆంధ్రలో పోటీ పార్టీ స్థాపనకు, పార్టీ విచ్ఛిన్నానికి ముఖ్య పాత్ర వహించిన వారిని బహిష్కరిస్తూ చేసిన తీర్మానాన్ని కూడా యీ సమావేశంలో ఆమోదిస్తూ విచ్ఛిన్నకుట్ల చేస్తున్న పార్టీ వ్యతిరేక చర్యలను పార్టీ సభ్యులూ సానుభూతిపరులూ ఐక్యముగా ఎదుర్కొని అనేక త్యాగాలు చేసి నిర్మించిన పార్టీని కాపాడాలని పార్టీ సభ్యులు తమ ప్రాణాలను సహితం అర్పించి నిర్మించిన పార్టీని ప్రజా పుద్యమాలను కంటికి రెప్పలాకాపాడాలని తీర్మానంలో విజ్ఞప్తిచేశారు.

"బందరయ్యగారే కమ్యూనిస్టు పార్టీ. సుందరయ్యగారు లేకుండా కమ్యూనిస్టు పార్టీ లేద"ని చేస్తున్న వ్యక్తిపూజా ప్రచారాన్ని ఖండిస్తూ సుందరయ్యగారు ప్రజా పుద్యమంలో విచ్ఛిన్నానికి నాయకత్వం వహిస్తూ అనేక సందర్భాలలో పార్టీ నిర్ణయాలకు వ్యతిరేకంగా ప్రవర్తించిన ప్రవర్తనను తీర్మానంలో పేర్కొన్నారు.

"చివరకు రాజ్యసభకు పార్టీ అభ్యర్థికి వ్యతిరేకంగా పోటీ అభ్యర్థినిపెట్టి అవలంబించిన పద్ధతులు సత్యాగ్రహోద్యమాన్ని నీళ్ళుకార్చుటకు అవలంబించిన విధానము, మహావిజ్ఞాపన కార్యక్రమాన్ని కార్మికుల దేశవ్యాపిత ఆందోళనను కుందవడుతూ అవలంబించిన పద్ధతులు, ఇవన్నీ సుందరయ్యగారికి ప్రజాపుద్యమం అభివృద్ధికన్నా పోటీ పార్టీ స్థాపనే ప్రధానమైందన్నవిషయం స్పష్టం చేస్తున్నాయి. పార్టీలో అనేక సంవత్సరాలుగా అభిప్రాయ భేదాలు పున్నాయి. వాటిని పార్టీలో అంతరంగిక చర్చలద్వారా పరిష్కరించుకొనేందుకు కృషి చేస్తున్నాము. కాని ఇప్పుడు అంతర్జాతీయంగా వచ్చిన అభిప్రాయభేదాలలో చైనా అవలంబించిన విచ్ఛిన్నకర చర్యల ఫలితంగా చైనా పిలుపు ననుసరించి మనదేశంలోకూడా యీ పోటీ పార్టీ స్థాపనకు ముఖ్య కారణమని పట్టణ కమిటీ తన తీర్మానంలో పేర్కొన్నది.

బందరుపట్టణంలో పార్టీని నిర్మయాలకు, పట్టణ కమిటీ నిర్ణయాలకు వ్యతిరేకంగా పార్టీని విచ్ఛిన్నం చేయటకు పోటీ పార్టీని స్థాపించటకు కారకులు అవుట మాత్రమే కాక పార్టీని అప్రతిష్ఠపాలు చేయటకు పాల్పడినా, పార్టీ నాయకత్వంపైనా అభాండాలతో ప్రచారంచేస్తూ పార్టీ ప్రతిష్ఠకు భంగకరంగాప్రవర్తిస్తున్న శ్రీయుతులు బడిగుంట లక్ష్మయ్య, గుంటూరు మోహన్, వేమూరి కృష్ణమూర్తి, బి. రంగదాసు, ఇ. వి. నారాయణ, ఆర్. హనుమంతరావు, ముసుల వెంకటేశ్వరరావుగార్లను పార్టీనుండి బహిష్కరిస్తూ తీర్మానించాడు. ప్రస్తుత సంక్షోభ పరిస్థితులలో పార్టీ ఐక్యతను కాపాడాల్సిన అవసరం మనపటి కంటే కూడా నేడు చాలా అధికంగా ఉన్నదనీ, పార్టీ సభ్యులు సానుభూతిపరులు కార్మికులు ప్రజలు అనేక త్యాగాలు చేసి చివరకు తమ ప్రాణాలను సహితం అర్పించి నిర్మించిన పార్టీని ప్రజా పుద్యమాలను కంటికి రెప్పలాకాపాడాలని తీర్మానంలో విజ్ఞప్తిచేశారు.

నాగార్జున సాగర్‌కు కాందిశీకుల రాక

నాగార్జునసాగర్, మే 1

తూర్పు పాకిస్తాన్ నుంచి 1118 మంది సభ్యులగల 253 కాందిశీకు కుటుంబాలు గత ఏప్రిల్28న నాగార్జున సాగర్‌కు చేరుకొన్నాయి.

నాగార్జునసాగర్ చీఫ్ ఇంజనీర్ శ్రీ ఎ. వి. రంగనాథస్వామి, సూపరింటెండింగ్ ఇంజనీరు శ్రీ టి. భావనారాయణగార్లు వారికి స్వాగతం ఇచ్చారు.

ఈ కుటుంబాలన్నింటికీ ఇక్కడ పునరావాస వసతులు కలిగించబడ్డాయి. కుటుంబానికొక ఇల్లూ, వైద్య సౌకర్యాలు, ఆహార ధాన్యాల సప్లయి మొదలైన తక్షణవసతులు కలిగించబడ్డాయి.

ఈ శరణార్థుల నిమిత్తం అందరికీ ఉచితంగా నీరు, లైటింగ్ సప్లయి చేయబడుతుంది. ఈ వ్యవహారాలన్నీ ఒక ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పర్యవేక్షణక్రింద నిర్వహించబడతాయి.

275 కుటుంబాలతో మరొక దళం ఈనెల 6 న ఇక్కడికి రానున్నది.

నల్గొండజిల్లా కమ్యూనిస్టు సమితి సమావేశం

నల్గొండ మే 2

కుంగర్ గ్రామంలో మేనెల 5, 6 తేదీలలో జరిగే నల్గొండజిల్లా కమ్యూనిస్టుసమితి సమావేశ సందర్భంలో సభ్యులకుభోజనసదుపాయాలు కలుగ చేయబడతాయని కార్యదర్శిఆయట్ల రామిరెడ్డిగారు ప్రార్థిస్తున్నారు.

రాజకీయ పార్టీల బహిరంగ సభలకు ప్రభుత్వోద్యోగుల హాజరు నేరం కాజాలదు

— రాజ్యసభలో మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, మే 1

ఒక రాజకీయపార్టీ ఏర్పాటు చేసిన బహిరంగ సభకు ప్రభుత్వ ఉద్యోగులు అప్పుడప్పుడు హాజరు కావడం ప్రభుత్వ ఉద్యోగుల ప్రవర్తనా నిబంధనల క్రింద నేరం కాజాలదని నేడు రాజ్యసభలో నౌకాశాఖమంత్రి శ్రీ రాజ బహదూర్ తెలియజేశారు.

అయితే ఇలా బహిరంగసభల్లో హాజరు కావడం రాజకీయ కార్యక్రమాల్లో పాల్గొనడం వరకూ విస్తరించితే అప్పుడది నేరంగా పరిగణించవలసి వస్తుందని ఆయన చెప్పారు.

ప్రభుత్వ ఉద్యోగుల ప్రవర్తనా నిబంధనలకు సంబంధించి శ్రీ బి. భగవతి అడిగిన ప్రశ్నకు సమాధానంగా మంత్రి పై విధంగా చెప్పారు.

ప్రతి పక్షాలవారు ఏర్పాటుచేసిన బహిరంగ సభలకు హాజరైన ప్రభుత్వ ఉద్యోగులపై నేరం ఆరోపించడానికి ఈ నిబంధనలు ఉపయోగించబడుతున్నారని చేసిన విమర్శకు తంతి తపాలా శాఖమంత్రి పై విధమైన వివరణ యిచ్చారు.

స్టేషన్ మాస్టర్ల వేతనాలు పెంచండి

అఖిలభారత, స్టేషన్‌మాస్టర్ల ఎ. యస్. యం. ఎ డిమాండ్

హైద్రాబాద్, మే 1

మేదినోత్సవం సందర్భంగా నేడిక్కడ జరిగిన అఖిలభారత స్టేషన్ మాస్టర్లు, అసిస్టెంట్ స్టేషన్ మాస్టర్ల సదస్సు, స్టేషన్‌మాస్టర్ల అసిస్టెంట్ స్టేషన్‌మాస్టర్ల వేతనాల స్కేళ్ళను పై మెట్టుకు పెంచాలని డిమాండ్ చేసింది.

స్టేషన్‌మాస్టర్ల అసిస్టెంట్ స్టేషన్ మాస్టర్ల ఉద్యోగాలలో 50 శాతం ఉద్యోగాల హోదాను పెంచాలని, వారికి అద్దె లేకుండా ఉచితంగా నివాస గృహ వసతులు కలిగించాలని, టాయిలెట్ సౌఖ్యాలన్నీ ఈ సంస్థకు ప్రాతినిధ్యం ఇవ్వాలని కూడా డిమాండ్ చేసింది.

శ్రీ ఏ. వి. వాజ్‌పాయ్ (యు, పి.) ఈ సదస్సుకు అధ్యక్షత వహించారు.

దేశం అంతటినుండి దాదాపు250 మందికి పైగా ప్రతినిధులు వచ్చారు.

రాష్ట్రపతితో అబ్దుల్లా భేటీ

గంటా 45 నిముషాలపాటు

న్యూఢిల్లీ, మే 2

షేక్ అబ్దుల్లా నేడు ఉదయం రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్‌ను కలుసుకొన్నారు.

కాశ్మీరు సమస్యకు సంబంధించిన వివిధ విషయాలు ఆయనతో అబ్దుల్లా చర్చించినట్లు తెలుస్తోంది.

వారుభయులూ గంటా 45 నిముషాలపాటు సంభాషణలు జరుపుకొన్నారు. వారు మాట్లాడుకొన్నవుటు అక్కడ యితరులెవరూ లేరు.

సంభాషణల అనంతరం షేక్ అబ్దుల్లాను సాగనంపడానికి డాక్టర్ రాధాకృష్ణ మెట్లవరకూ వచ్చి వెళ్లారు.

దానికి మే 10 వ తేదీన జరిగే తాలూకా సమితి సమావేశానికి సిఫార్సు చేయాలని తీర్మానించింది.

పంచాయితీ ఎన్నికల్లో పార్టీ సర్పంచులను ఎక్కువ సంఖ్యలో గెలిపించు కోవడానికి కృషి చేయాలని తీర్మానించింది.

అదనపు శిస్తు

తాలూకాలో అదనపు శిస్తు వత్తిడానికి వ్యతిరేకంగా 400 మంది సత్యాగ్రహంలో పాల్గొన్నందుకు వారిని అభినందించాడు. ప్రభుత్వ మొండివైఖరి యిలాగే పూచే ఉద్యమం మరింత తీవ్రరూపం దాలుస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరించాడు.

అంబాజీపేట ఏరియా పార్టీ సభ్యుల తీర్మానం

అమలాపురం, మే 2

తూర్పు గోదావరి జిల్లా అమలాపురం తాలూకా అంబాజీపేట ఏరియా కమ్యూనిస్టు పార్టీ సభ్యుల జనరల్‌బాడీ సమావేశం 27 వ తేదీన అంబాజీపేటలో శ్రీ శివసూర్యలింగంగారి అధ్యక్షతను జరిగింది. సమావేశంలో తాలూకా సమితి కార్యదర్శి శ్రీ చింతపల్లి కృష్ణమూర్తిగారు జాతీయ సమితి తీర్మానాలు వివరించారు. విచ్ఛిన్నచర్యలు సాగిస్తున్న 32 మందిపై జాతీయ సమితిచేసిన తీర్మానాన్ని ఈసమావేశం బలపరుస్తూ,ఇప్పటికైనా నవిచ్ఛిన్న కార్యకలాపాలు ఆపుచేసి పార్టీ పద్ధతులలో పని చేయవలసినదిగా 32 గురిని కోరుతూ ఏకగ్రీవంగా తీర్మానించడమైనది.

విచ్ఛిన్న కార్యకలాపాలు, అరాజకపద్ధతులు సాగిస్తున్నందున శ్రీ కె. వీరరాఘవులును తాలూకా కమిటీ బహిష్కరించింది. ఆయన పార్టీ సమావేశాలు పిలుచుటకు ప్రయత్నాలు చేస్తూ పార్టీలో చీలికకు కృషిచేస్తున్నారు. కనుక ఆయన పిలిచే సమావేశాలకు పార్టీ సభ్యులెవ్వరూ హాజరుకాకూడదని. వారి చర్యలను సభ్యులంతా ఎదుర్కోవాలని సభ్యులందరకు విజ్ఞప్తి చేస్తూ తీర్మానించాడు. అదే విధంగా గంగలకుర్రుభాగ సభ్యులు నాగభూషణంగారు పార్టీనుండి తొలగించిన వారితో కలిసి సమావేశాలు జరుపుటకు పూనుకోవటం, పార్టీ వ్యతిరేక చర్యగా భావిస్తూ వారు తమ పోకడలను మరిదిద్దుకొని పార్టీ పద్ధతిలో పనిచేయవలసినదిగా హెచ్చరిస్తూ తీర్మానించాడు.

అమలాపురంశాఖ ఖండన

అమలాపురం పట్టణ కమ్యూనిస్టు కమిటీ శ్రీ ఎ. వి. యస్. సుబ్రహ్మణ్యం (అడ్వకేట్) గారి అధ్యక్షతన సమావేశమై యీ క్రింది తీర్మానములు ఏకగ్రీవముగా ఆమోదించినది.

"భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ సమితి 32 మంది జాతీయసమితి సభ్యులను సస్పెండు చేస్తూ చేసిన తీర్మానం ఎంతో హర్షించదగినది. పార్టీ క్రమశిక్షణను, నిబంధనావళిని త్రోసిరాజని పార్టీ చైర్మన్‌పై వ్యక్తిగత ద్వేషముతో నీచమైన ఆరోపణలు చేయడం వారి రాజకీయ దివాళాకోరు తనాన్ని సూచిస్తోంది. ఈ విచ్ఛిన్నకర చర్యలనుపార్టీ సభ్యులు, శ్రేయోభిలాషులు సీమాత్రం బలపర్చవద్దని, యీ విచ్ఛిన్నకుల పాత్రను ఖండిస్తూ పార్టీ అభివృద్ధికి తోడ్పడవలసినదని విజ్ఞప్తిచేస్తోంది.

ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు సమితికిపోటీగా శ్రీ సుందరయ్యగారి నాయకత్వాన పోటీపార్టీ పెట్టడం, కొంతకాలంగా ఆంధ్రప్రదేశ్ పార్టీలో జరుగుతున్న విచ్ఛిన్నకర చర్యలకు పరాకాష్ఠ అని యీ కమిటీ భావిస్తోంది. ఈ పోటీపార్టీ స్థానించిన సభ్యులను పార్టీనుండి తొలగిస్తూ రాష్ట్రసమితి చేసినతీర్మానం ఎంతో ఆమోదించదగినది. పార్టీ సభ్యులు, సానుభూతిపరులు శ్రేయోభిలాషులు పోటీపార్టీలో ఎట్టిసంబంధాలు పెట్టుకోవద్దని, పార్టీ ఐక్యతను కాపాడవలసిందని యీ కమిటీ విజ్ఞప్తి చేస్తోంది.

కేశనకుర్రు గ్రామ శాఖ తీర్మానం

అమలాపురం తాలూకా కేశనకుర్రు గ్రామ కమ్యూనిస్టుశాఖ సమావేశం ఏప్రిల్ 24 న శ్రీ యస్. లక్ష్మీపతిరాజుగారి అధ్యక్షతను జరిగింది. సమావేశంలో శ్రీ రామకృష్ణరావుగారు జాతీయసమితి తీర్మానాలు వివరించాడు. పార్టీని చీల్చుటకు కృషిచేస్తున్న 32 గురిపై జాతీయ సమితి సస్పెండు చేస్తూ చేసిన తీర్మానాన్ని బలపర్చుతూ తీర్మానించాడు.

జాతీయ సమితి నిర్ణయాలకు విజయనగరం పట్టణ కమిటీ ఆమోదం

విజయనగరం, మే 2

విజయనగరం కమ్యూనిస్టుపార్టీశాఖ అత్యవసర సమావేశం కార్యదర్శి శ్రీ డి. పుట్టయ్య జయరావుగారి అధ్యక్షతను నిన్న ఇక్కడ జరిగ

1963 - 64 లో ఎగుమతుల అభివృద్ధి

న్యూఢిల్లీ, మే 1

1963-64 లో భారతదేశంనుంచి రు. 795 కోట్ల విలువగల ఎగుమతులు అంటే గత సంవత్సరంకంటె రు 81 కోట్లఅధికంగాజరిగాయి.

ఈ పెరుగుదల వివిధ వస్తువులకు, ప్రదేశాలకు విస్తృతం కావడం ప్రోత్సాహకరమైన అంశంగా ఉంది. ఎగుమతులలో వచ్చిన ఈ అభివృద్ధి ఎగుమతి చేయబడిన వస్తువుల పరిమాణం పెరగడంవల్లనే జరిగిందిగాని ఎగుమతుల ధరలవల్ల మాత్రంకాదు.

రేడియో

మంగళవారం, మే 5

శక 1886 వైశాఖ 15

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉదయం: 6-30 సుప్రభాతం; 6-40 ఆం. వా: 6-45 భక్తిరంజని: భజనావళి; 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె. వా: 7-15 ప్రసార విశేషాలు, 7-20 కదంబం; 7-30 బడిగేటలాం అలీఖాన్; 8-00 ఆం. వా: 8-15 ప్రాంతీయ; 8-30 గాత్రసంగీతం; 8-00 సమాప్తి.

మధ్యాహ్నం: 12-30 హైా. రిలే, 1-00 వనితావాణి; 1-30 వాద్యసంగీతం; 1-40 హిం. వా. 1-50 తె. వా. 2-00 సమాప్తి.

సాయంత్రం: 6-00 స్థానిక ప్రకటనలు; 6.05 ప్రాం.వా: 6.15 నేటి విశేషం; 6-20 గ్రామస్థుల రేడియో గోష్ఠి: 7-00 తె. వా: 7-15 గ్రామస్థులకు; 7-30 పిల్లసంగీతం; 7-45 హైా. రిలే; 8-00 పయొనీర్; 8-30 ఉభయకుశలోపరి; 8-45 వాద్యసంగీతం; 8-55 ప్రస్తుతాంశం: 9-00 ఆం. వా: 9-15 ఆంగ్లమున; 9-25 లలితసంగీతం; 9-30 హైా. రిలే; 10-00 గాత్రసంగీతం; 10-30 ఆం. వా; 10-35 సమాప్తి - జనగణమన.

హైద్రాబాద్ - ఎ

405.4 మీ (740 కిలోసై)

ఉదయం: 6-30 సుప్రభాతం, కార్యక్రమ వివరణ; 6-40 ఆం. వా: 6-45 వి. రిలే; 6-55 సూక్తిముక్తావళి; 7-00 తె. వా: 7-15 భక్తిపాటలు; 7-30 మీరా, సూరదాస్ భజన్; 7-45 రాగమంజరి; 8-00 ఆం. వా: 8-15 వి. వలె; 8-30 వి. వలె; 9-00 సమాప్తి.

మధ్యాహ్నం: 12-30 కార్మికులకు; 1.00 వి. రిలే; 1-30 వాద్య గోష్ఠి; 1-40 హిం. వా: 1-50 తె. వా: 2-00 హైా వి. వలె; 2-10 ఉ. వా: 2-20 హైా. వి. వలె; 2-30 సమాప్తి.

6-00 స్థానిక ప్రకటనలు; 6.05 ప్రాం. వా: 6-15 ప్రస్తుతాంశం; 6-20 భజన్; 6-30 వగరవాణి; 7-00 తె. వా: 7-15 కన్నడ శ్రోతలకు; 7-30 ఆంధ్రదేశపు జానపద గేయాలు; 7-45 రేడియో వార్తావాహిని; 8-00 మీరు కోరిన పాటలు; 8-30 వి. యస్. లక్ష్మి వారాయణం; 8-55 ప్రస్తుతాంశం; 9-00 ఆం. వా: 9-15 ఉ. వా: 9-30 విశ్వవిద్యాలయాలకు; 10-00 భయాల్; 10-30 ఆం. వా; 10-35 సమాప్తి - జనగణమన.

హైద్రాబాద్ - బి

కడప

252.1 మీ (1190 కిలోసై)

విశాఖపట్నం

322.6 మీ (930 కిలోసై)

సాయంత్రం 6-00 నుంచి రాత్రి 9-30 వరకు

మద్రాస్ - ఎ

39.42 మీ (9355 కిలోసై)
(హైదరాబాద్ మాత్రమే)

ఉదయం: 6-30 హైా. ఎ. వలె; 7-45 సమాప్తి.

49.02 మీ (6120 కిలోసై.)

8-00 హైా. ఎ. వలె; 9-00 సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

మధ్యాహ్నం: 12-30 హైా. ఎ. వలె; 2-00 వి. యస్. లక్ష్మీనారాయణన్; 2-30 సమాప్తి.

సాయంత్రం: 6-00 హైా. ఎ. వలె; 6-20 గ్రామస్థుల రేడియోగోష్ఠి; 7-00 తె. వా: 7-15 గ్రామస్థులకు; 7-30 హైా. ఎ. వలె; 9-15 ఆంగ్లమున; 9-25 విరామసంగీతం; 9-30 హైా. ఎ. వలె; 10-00 మయొరిన్; 10-30 హైా. ఎ. వలె; 10-35 సమాప్తి - జనగణమన.

మద్రాస్ - బి

ఉదయం: 6-40 ఆం. వా: 6-45 మంగళగానం; 7-00 తె. వా: 7-15 సంగీతమంజరి; 7-30 మ. ఎ. వలె, 8-00 ఆం. వా: 8-15 సమాప్తి.

మధ్యాహ్నం: 12-00 కార్మికులకు; 12-30 సమాప్తి.

1-00 కదంబం; 1-30 ఆం. వా: 1-40 గీతమంజరి, 1-50 తె. వా. 2-00 సమాప్తి.

211.3 మీ (1420 కిలోసై)

60.98 మీ (4920 కిలోసై)

సాయంత్రం: 5-30 పాశ్చాత్య సంగీతం; 6-00 ఆం. వా: 6-05 వి. ఎ. వలె; 6-20 వాతావరణసూచన, స్థానిక ప్రకటనలు, వాణిజ్య వార్తలు. (ఆంగ్లం). 6-30 కార్యక్రమ వివరణ (తమిళం). 6-35 ఆర్. నావిత్రి. 7-00 తె. వా: 7-15 వీణాయోగం, 7-30 నాటిక (తమిళం). 7-45 తిరువ్వివళి. 8-35 ప్రస్తుతాంశం; 9-00 ఆం. వా: 9-15 ఆంగ్లమున, 9-30 ఆంగ్లప్రసంగం; 10-30 ఆం. వా. 10-35 సమాప్తి - జనగణమన.

ఐరాసలో కాశ్మీర్ సమస్య

భద్రతా సంఘ సభ్యులతో శ్రీ ఝా చర్చలు

ఐరాస, మే 2

కామన్ వెల్త్ వ్యవహారాల భారత దేశ కార్యదర్శి శ్రీ సి. ఎస్. ఝా గురువారం నాడు యిచ్చటికి వచ్చిన, నిన్నటి రోజుల్లో కాశ్మీర్ సమస్యపై భద్రతా సంఘంలోని అనేక మంది సభ్యులతో విడివిడిగా చర్చలు జరిపారు.

మే అయిదవ తేదీన కాశ్మీర్ సమస్యపై భద్రతా సంఘంతో తిరిగి చర్చ జరుగనుంది.

శ్రీ ఝా నిన్న కలుసుకొన్నవారిలో బల్గేరియా, బ్రిటన్, బ్రెజిల్, నార్వే, బొలీవియా, ఫ్రాన్సు, జకోస్లోవేకియా దేశాల ప్రతినిధులు ఉన్నారు.

కాశ్మీర్, ఇతర సమస్యలను గురించి పాకిస్తాన్‌తో చర్చలు జరపడానికి భారతదేశం సిద్ధంగా ఉందనీ, అయితే సంభాషణలకు ముందు సరియైన వాతావరణం ఏర్పడాలనీ, ఏ రూపంలోనూ, ఏ పద్ధతిలోనూ యుద్ధభయం లేకుండా చూడవలసినదనీ శ్రీ ఝా వారికి వివరించారు. షేక్ అబ్దుల్లాను విడుదల, అతని అరెస్టు మాదిరిగానే లాంఛనాలు కాశ్మీర్, భారత ప్రభుత్వాల అంతరంగిక సమస్య అని తెలియజేశారు.

భారతదేశ పౌరుడైన షేక్ అబ్దుల్లాను కొన్ని హక్కులతోపాటు బాధ్యతలు జారీ ఉన్నాయనీ, అంటు భారత ప్రభుత్వంతో నీవైనా సంభాషణలు జరిగితే, అవి కేవలం ఆంతరంగిక విషయాలనీ, వానికి అంతర్జాతీయ ప్రాముఖ్యంలేదనీ, శ్రోతలు కట్టుబడుకునే ఏప్రయత్నాలను భారతప్రభుత్వం సహించదనీ శ్రీ ఝా చెప్పారు.

భద్రతాసంఘం ముందు ఏ తీర్మానం ప్రవేశపెట్టడానికి సమ్మతివ్వకూ ఏర్పడ్డంగా లేరనీ, బ్రిటన్, అమెరికాదేశాలు పాకిస్తాన్‌ను ఎంతవరకు బలపరుస్తామో దానిపై ఆధారపడి ఉంటుందని పరిశీలకులు భావిస్తున్నారు.

భారత ప్రభుత్వం అడ్డులాను విడుదల చేసినందుకే కాకుండా, మాట్లాడటానికి, తిరగటానికి పూర్తి స్వేచ్ఛ యిచ్చినందుకు కూడా ఎక్కువ మంది సభ్యులు సంతృప్తి ప్రకటించారు.

కాశ్మీర్ ప్రజలకు స్వయం నిర్ణయ హక్కు

సంపాదించే వరకు పాక్ విశ్రమించబోదట!

రావల్పిండి, మే 1

జమ్మూకాశ్మీర్‌ప్రజలకు స్వయం నిర్ణయాధికార హక్కును సంపాదించి పెట్టేవరకూ పాకిస్తాన్ విశ్రమించబోదని పాకిస్తాన్ అధ్యక్షుడు అయుబ్‌ఖాన్ చెప్పాడు.

తను ప్రతి మాసం చేసే రేడియో ప్రసంగంలో ఆయన పైవిధంగా అన్నాడు.

కాశ్మీర్ సమస్యను పరిశీలించే నిమిత్తం నాలుగు రోజులపాటు భద్రతా సంఘం తిరిగి సమావేశమైనప్పుడు "దృఢమైన న్యాయబద్ధమైన నిర్ణయాన్ని" చేయగలదనే ఆశాభావాన్ని కూడా ఆయన వ్యక్తీకరించాడు.

"జమ్మూ-కాశ్మీర్ ప్రజల స్వయం నిర్ణయాధికార హక్కును భద్రతాసంఘం అత్యధిక మెజారిటీతో ధృవీకరించినట్లు" కూడా ఆయన పేర్కొన్నాడు.

కాశ్మీర్ ప్రజలు మహమ్మద్ ప్రవక్త శిరోజం తిరిగి సంపాదించడం, షేక్ అబ్దుల్లా విడుదల అన్న తమ రెండు డిమాండ్లను సాధించుకున్నప్పుడు స్వయం నిర్ణయాధికారం అమలు జరుపుకోవడం అన్న వారి హక్కుకు కూడ ఢిల్లీ తప్పనిసరిగా లొంగుతుందని కూడా ఆయన అన్నాడు.

షేక్ అబ్దుల్లా విడుదలకు తన హర్షం ప్రకటిస్తూ కుట్రకేసు పొడుగుమరి కొంతకాలం కొనసాగిందడానికి సత్తా లేనందువల్ల' అబ్దుల్లా విడుదలై పాగుతున్న ఆందోళనను ఆణచలేక పోవడంవల్ల భారత ప్రభుత్వం అబ్దుల్లాను విడుదల చేసినట్లు ఆరోపించాడు.

కాశ్మీర్ సమస్యపై ప్రపంచ వాతావరణంలో మార్పు గోచరిస్తున్నదనికూడా ఆయన అన్నాడు.

ఈ మధ్యనే పాకిస్తాన్ ఆనధికార ప్రతినిధులైన పర్యటించిన యూరప్, ఆఫ్రికా మధ్యప్రాచ్య, ఆగ్నేయాసియా దేశాలు కాశ్మీర్ ప్రజల స్వయం నిర్ణయాధికార హక్కును బహిరంగంగా బలపరుస్తున్నాయని కూడా చెప్పుకొన్నాడు.

మహమ్మద్ ప్రవక్త పవిత్ర కేశాన్ని తిరిగి సంపాదించడం గురించి ప్రస్తావిస్తూ ఈ దొంగతనానికి కారణమైన నేరం యీ నాటికీ పరిష్కారం కాకపోయినప్పటికీ తిరిగి సంపాదించిన కేశం "నిజమైనదనే ఆశిద్దాం" అని కూడా ఆయన అన్నాడు.

షేక్ అబ్దుల్లాకు రాజాజీ ఆహ్వానం

మద్రాసుకువచ్చి తనతో మాట్లాడమని

మద్రాసు, మే 2

మద్రాసు వచ్చి తనతో మాట్లాడి వెళ్ళవలసిందిగా అహ్వానించుతూ స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ సి. రాజగోపాలాచారి నేడు షేక్ అబ్దుల్లాకు ఒక తంతి నిచ్చారు.

మే అయిదోతేదీ ఉదయం షేక్ అబ్దుల్లా ఇక్కడికి వస్తాడు.

అబ్దుల్లాతో తాను జరిపే సంభాషణలను గురించి ప్రశ్నించగా రాజాజీ "మేము తప్పనిసరైనవి అంశాలను గురించి ముందునాటే చెప్పడం వలన చాలా హానికలగదేమోనాక. సహజ పరిస్థితులకు అవకాశమివ్వకపోతాయి" అంటువలన వాటిని మీరు వదిలిపెట్టడమే అందరికీ మంచిది' అని అన్నారాయన.

కాశ్మీర్ సమస్యపై రాజాజీ ఇలా అన్నారు: "1948 లో ఈ జనాన భద్రతా సంఘంలో కీర్తిశేషులైన శ్రీ గోపాలస్వామి అయ్యంగార్ చెప్పిన దానికంటే మిన్నగా చెప్పదగిన దేమీలేదని నే జనుకొంటున్నాను."

కాశ్మీరు సమస్యలపై భారత - పాకిస్తాన్ మధ్య అంగీకారం పుండాలనే భావాన్ని తాను 'స్వరాజ్య' వార పత్రికలో వెలిబుచ్చిన విషయాన్ని కూడా ఆయన ఉపహరించాడు.

ఏలూరులో 3 వ తేదీన జరిగే ఆంధ్ర స్వతంత్రపార్టీ సభ్యులతో పాల్గొనేందుకు రాజాజీ ఈనేడు రాత్రి బయలుదేరి వెళుతున్నారు. ఆయన మరల సగరికి అవిరామంగా పనిచేయవలసి వస్తుంది.

అమెరికా పెట్టుబడికై వి. వి. కె. తహతహ

న్యూఢిల్లీ, మే 2

అమెరికా సత్ప్రవర్తనా రుణ బృందం భారతదేశంలో పర్యటించిన ఫలితంగా దేశానికి మేలు చేకూరుతుందనీ, తాను వారితో జరిపిన సంభాషణల మూలంగా భారతదేశంలో పెట్టుబడి పెట్టడానికి వారు అంగీకరిస్తున్నారనీ ఆర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి నే దీర్కుడ అన్నారు.

భారతదేశంపై 1966 లో తిరిగి చైనా దాడి చేయవచ్చునని కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి అన్నారు.

ప్రైవేట్ రంగాన్ని ఏర్పాటుచేసిన విందు సందర్భంలో అనేక ప్రశ్నలకు శ్రీ టి.టి. కృష్ణమాచారి సమాధానం చెబుతూ 1966 లో భారతదేశంపై తిరిగి దాడి జరపడానికి పరిస్థితులు అనుకూలంగా పుండగలవని చైనావారు భావిస్తున్నారని చెప్పారు. 1966 నాటికి చైనావారి సైనిక సైన్యాలు కూడా అభివృద్ధి చెందవచ్చునని ఆయన అన్నారు.

ఒక ప్రశ్నకు జవాబుచెబుతూ తన కందిన సమాచారం, పరిస్థితులపై తానుచేసిన స్వీయ పరిశీలనపైతాను ప్రకటనచేస్తున్నట్లు శ్రీటి.టి.కె. చెప్పారు.

1962 లో భారతదేశంపై చైనా దండయాత్ర జరిపిన తరువాత రక్షణ వ్యయం పెరగటంవల్ల భారత ఆర్థిక వ్యవస్థకు తీవ్రమైన నష్టం కలగలేదని ఆయన అన్నారు.

ఇతర విషయాలన్నీ సంతృప్తికరంగా పుండి, తిరిగి చైనా దుర్మాక్రమణలాంటివి భారత ఆర్థికాభివృద్ధి కార్యక్రమాలకు అంతరాయం కలిపించకపోతే నాలుగవ పంచవర్ష ప్రణాళికాంతానికి భారతదేశం బాగా అభివృద్ధిని సాధించగలదని ద్వితీయ, తృతీయ ప్రణాళికల కంటే కూడా నాలుగవ ప్రణాళికను ఎక్కువ జయప్రదంగా అమలుజరప గలమని తాను భావిస్తున్నట్లుఆయన చెప్పారు.

నాలుగవ ప్రణాళికను గురించి ప్రస్తావిస్తూ ఇది మూడవ ప్రణాళికకంటే బృహత్తరమైనదనీ, ప్రతి సంవత్సరము జాతీయాదాయాన్ని ఐదునుండి ఆయితం పెంచడం ఈ ప్రణాళిక లక్ష్యమని కూడా ఆయన వివరించారు. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి, వ్యవసాయం, గృహ నిర్మాణం మున్న గువత కాలకు నాలుగవ ప్రణాళికలో అధిక తర ప్రాధాన్యం యివ్వబడుతుందని కూడా ఆయన చెప్పారు.

ప్రజాస్వామిక సోషలిజం, ధరల పెరుగుదల, గుప్త ధనాన్ని వెలికి తీయడం, ఆర్థిక శక్తి, స్టాక్ ఎక్స్ఛేంజీలు, మద్యపాననిషేధంపై చెక్‌లిస్ట్ కమిటీ నివేదిక, అమెరికా వ్యాపారస్తులు ఇటీవల భారతదేశంలో చేసిన పర్యటన మున్నగు అంశాలపై విలేకరులు అనేక ప్రశ్నలు వేశారు.

ధరల పెరుగుదల

ధరల పెరుగుదల తనకు ఆందోళన కలిగిస్తుందని చెబుతూ కొంత క్రమశిక్షణ, దోకుడు వ్యాపారంపై కొంతమేరకు కంట్రోలు, ఒక విధమైన రేషనింగుకు ప్రజలు సంసిద్ధులు గాకపోతే ధరల పెరుగుదలను అరికట్టడం అసాధ్యమని చెప్పాడు.

ధరల విషయంలో ప్రభుత్వ విధానాలను సమర్థించలేదని చెబుతూ, ధరల అదుపుకు సంబంధించి ఏ పథకం ప్రవేశ పెట్టినా అది జయప్రదంగా అమలు జరగాలంటే రాష్ట్ర ప్రభుత్వాల సహకారం అవసరమని చెప్పారు.

నలభై మంది అమెరికా గుత్తవ్యాపారులు ఈమధ్య భారతదేశంలో జరిపిన పర్యటనను గురించి వ్రస్తావిస్తూ వారి పర్యటనవల్ల కొంత మేలు జరిగితీరుతుందని అన్నారు. అమెరికా వ్యాపారులతో తాను జరిపిన సంభాషణల మూలంగా వారు భారతదేశంలో పెట్టుబడులు పెట్టడానికి మనఃపూర్వకంగా అంగీకరిస్తున్నారని తాను భావించానని చెప్పాడు.

ఎక్కువ విదేశీ పెట్టుబడులను ఆహ్వానించడానికి కృష్ణమాచారి పెట్టిన ప్రతిపాదనలు భారతదేశంలో విదేశీ లాబీవర్గాలు మరింత ప్రబలం కావడానికి అవకాశాలకలిగించవా? అన్న ప్రశ్నకు ఆ ప్రకటనను తాము ఆమోదింపలే నన్నాడు.

మద్యపాన నిషేధం

మద్యపాన నిషేధం గురించి ప్రస్తావిస్తూ, చెక్‌లిస్ట్ కమిటీ నివేదికను సమగ్రంగానే సంతృప్తిగా గానీ తాను చదవలేదన్నారు. అయితే గ్రామీణ ప్రాంతాలకు మద్యపాన నిషేధం అవసరం మేలు చేకూర్చిందన్నారు.

పట్టణప్రాంతాల్లో ఇది సెంసోరుమాయమైన్నదని, పట్టణప్రాంతాల్లో ఈ దుష్కార్యాన్ని నిర్మూలించడం, గ్రామీణప్రాంతంలో చేలను కాపాడటం యెలాగన్నదే సమస్య అని కూడా ఆయన చెప్పాడు.

గుప్త ధనం

గుప్తధనంవెలికితీయడం గురించిప్రస్తావిస్తూ ఈసంవత్సరం ప్రవేశపెట్టిన ఆర్థికబిల్లులో ఈ విషయానికి సంబంధించినఅనేకఅంశాలున్నాయన్నాడు.

స్టాక్ ఎక్స్ఛేంజిలు పనియయితే ఎలా పనిచేస్తాయనీ దీర్ఘాత్మ సంబంధాన్ని నిరూపించే ప్రయత్నం జరుగుతుందనీ ఆయన అన్నాడు.

బొకారోలో సోవియట్ సహాయం

బొకారో ఉక్కు కర్మాగారం నిర్మాణానికి రష్యా సహాయం గురించి ప్రస్తావిస్తూ 5 వ పంచవర్ష ప్రణాళికలో భారతదేశంలో ఒక ఉక్కు కర్మాగారాన్ని నిర్మించడానికిసోవియట్ తన సంసిద్ధతను వెల్లడించిందని, ప్రస్తుతం నాలుగవ ప్రణాళికలోనే సోవియట్ ఉక్కుకర్మాగార నిర్మాణానికి సహాయం చేస్తూవుందని ఆయన చెప్పారు.

ధరల పెరుగుదల చేకూరా, క్రిందిస్థాయిలోని వారి ఆదాయాన్ని పెంచడం ద్వారా ఆర్థిక అసమానతలను తగ్గించడానికిప్రభుత్వం ప్రయత్నిస్తూవుందని ఆయన చెప్పారు. కేవలం ఎస్సెల్ విధింపు మాత్రమే. ఈ అసమానతలను పూర్తిగా లొలగించజాలదని, ఆయన అన్నారు సంపదపైపన్ను, వ్యయంపైపన్ను విధించడంద్వారా ఈ అసమానతలను రూపుమాపేందుకు ప్రయత్నం చేశామనికూడా ఆయన అన్నారు.

పారిశ్రామిక సంస్థలలో పనిచేసే ఉద్యోగులు తాము పనిచేస్తున్న సంస్థలలోనే భాగస్వాములయితే మంచిదనికూడా చెప్పారు. ఉద్యోగులకు బోనసు బదులుగా వాటాలు యివ్వవచ్చుననికూడా ఆయన అన్నారు.

విదేశీ పర్యటనలపై ఆంక్షలను గురించి ప్రస్తావిస్తూ, విదేశీ ద్రవ్యమారకం కొరత మూలంగా విదేశీ పర్యటనలను ఎక్కువగా అనుమతించడం సాధ్యకావడం లేదన్నారు. కానీ పాత్రికేయుల విషయంలో మాత్రం ప్రభుత్వం ఈ ఆంక్షలను అమలుజరపడం లేదనికూడా అన్నారు.

మీరు మంత్రివర్గంలోకి వచ్చిన తరువాత ప్రధానమంత్రికి ఎక్కువ సన్నిహితులయ్యారు అన్న ప్రశ్నకు సమాధానంచెబుతూ "మేమందరమూ ప్రధాన మంత్రికి సన్నిహితులమే" నన్నారు.

కేంద్ర మంత్రివర్గంలోని మంత్రులందరూ ఒకరికొకరు సన్నిహితులుగా వున్నారా అని మరొక విలేకరి ప్రశ్నించగా 'అనే అనుకుంటాను" అని శ్రీ టి. టి. కె. జవాబు చెప్పారు.

ఆర్థిక రంగంలో గుత్తాధికారం

విచారణ కమిటీ విధులపై శ్రీమతి తారకేశ్వరి సిన్హా వివరణ

న్యూఢిల్లీ, మే 1

జాతీయ ఆర్థికరంగంలో గుత్తాధికారం ఏ విధంగా పెరుగుతున్నదీ, ఆ ధోరణులను అరికట్టడానికి తీసుకోవాల్సిన చర్యలేమిటో తెలియజేయటానికి యిటీవల నియమించిన గుత్తసంస్థల విచారణ కమిటీకి పూర్తి అవకాశాలు యిచ్చామని కేంద్ర ప్రభుత్వ ఆర్థిక శాఖ డిప్యూటీ మంత్రిణి శ్రీమతి తారకేశ్వరి సిన్హా నేడు లోక్‌సభలో ప్రకటించారు.

అందువలన ఆదాయ వ్యత్యాసాలను తగ్గించటానికి చేసిన కృషి సమీక్షించేందుకు పార్లమెంటు సభ్యులు, ఆర్థిక నిపుణుల కొత్త కమిటీని నియమించవలసిన అవసరంలేదని కూడా ఆమె చెప్పారు.

ఇటువంటిసమీక్ష కమిటీవేయాలని శ్రీబి.పి. యాదవ్ ప్రవేశపెట్టిన తీర్మానంపై చర్చ సందర్భంలో జోక్యంకలిగించుకొని శ్రీమతి సిన్హా పై విషయం చెప్పారు. తరువాత శ్రీ వైద్య తన తీర్మానాన్ని ఉపసంహరించుకున్నారు.

ఆదాయ వ్యత్యాసాలను తగ్గించటానికి పూర్తి ఇష్టములేని చర్యలవలన లాభంలేదనీ, తగిన సమాచారం లభ్యంకానందున మహాలనోబిస్ కమిటీకూడా ఏమీ నిర్దిష్ట సూచనలు చేయలేకపోయిందనీ ఆమె చెప్పారు.

ప్రజలు తమగౌరవాన్ని నిలబెట్టుకోవటంలో అడ్డంకిగా తయారైన బిరిసింపజ్ల ప్రభుత్వం చాలా ఆందోళన చెందుతోందన్నారు. ప్రస్తుత పరిస్థితులలో వీరిరికాన్ని తొలగించటానికి ప్రయత్నానికి స్వేచ్ఛ ఉండా లన్నారు.

ఆర్థిక కేంద్రీకరణ జరగకుండా చేయటంలో పెద్ద వ్యాపారస్థులను వ్యతిరేకంగా లఘుపరిశ్రమలకు, సహకార సంస్థలకు ప్రోత్సాహం యివ్వటంలో ఇంతకంటే ఎక్కువ చేసి ఉండవలసిందనే విషయం అంగీకరిస్తున్నానని శ్రీమతి సిన్హా చెప్పారు. అయితే, దేశంలో పరిశ్రమల అభివృద్ధికి విఘాతం కలిగించే ఏ చర్యలూ తీసుకోబడవని కూడా హామీ పరిచారు.

శ్రీ యాదవ్ ప్రవేశపెట్టిన తీర్మానాన్ని గురించి ప్రస్తావించి, ఎన్నుల విచారణ కమిటీ ఆదాయంలో తేడా 1-30 దాటకూడదని ఉండాలని మొదట్లో సూచించినప్పటికీ, యీ లక్ష్యాన్ని సాధించడం క్రమంగా పూనుకోవాలనీ, కేవలం పన్నుల విధానం మీదనే ఆధారపడకూడదని సూచించిందనీ తెలియ జేశారు.

తీర్మాన లక్ష్యాన్ని అంగీకరిస్తున్నామనీ, అయితే యిది కేవలం మంత్రి దండంలో సాధించలేమనీ, వివరించి సోవియట్ రష్యాలో కూడా అదాయాల్లో పెద్ద తేడా లున్నాయనీ చెప్పారు.

లంచం యిచ్చి పర్చేసే కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ బసవపున్నయ్య పార్లమెంటు, రాంతర్గతంగా ఎలా సమర్థనీయమో వివరించి, ఆదాయ వ్యత్యాసాలు ఉన్న స్థితి ప్రమాదంలో పడే దేశంలోనూ లేదన్నారు. ఒక ప్రక్క ఉత్తర ప్రదేశ్ కూల్పుకుట్ర భాగ్యంతో పొందిన తులకూగుపడుతుండే దేశంలో మరొకన్ని ప్రాంతాల్లో గడ్డి, వేళ్ళు తిని బ్రతుకుతున్నారనీ, వివరించి జంకుపుట్ల తీర్మం చేయోక విడిచిన చేతలో ఉన్ని గిలకను తిరుగుతున్నారనీ చెప్పారు.

జీవితానికివార్చిన అవసరాలను రాష్ట్రాలు ఒకగూర్చాలని రాజ్యాంగంలో పొందుపరచిన సూత్రాలు కాగితాల్లోనే మిగిలిపోయాయన్నారు.

స్వాతంత్ర్యం వచ్చిన తరువాత గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థిక పరిస్థితి పూర్తిగా నాశనమైందని స్వతంత్రపార్టీసభ్యుడు శ్రీ యశపాల్ సింగ్ అన్నాడు. ఇదే విధానం దీర్ఘకాలం కొనసాగితే ప్రజల చొరవ తమ చేతుల్లో తీసుకుంటా రన్నాడు. ఎవరికీ కనీసం వంద రూపాయలకు తక్కువ వేతనం ఉండరాదన్నాడు.

కాంగ్రెస్ తాను చెప్పేది అపలు జరపలేదని సీ. పి. సే పలం కేవలం ఓటర్లు ఎలావేయించడానికి హత్తుకు ఉపన్యాసాలు కొనోడం గొప్ప గొప్ప తీర్మానాలపలన పేదల కడుపుమంట చల్లారదని చెప్పారు.

బిషప్ అజరయ్య గరల్స్ హైస్కూలు ప్రిన్సిపాలుకు వీడ్కోలు

విజయవాడ, మే 3

స్థానికబిషప్ అజరయ్య గరల్స్‌హైస్కూల్ ప్రిన్సిపాల్ మిస్ మల్లాన్‌కు వీడ్కోలు చిన్న సందర్భంలో, పాఠశాల విద్యార్థులు తల్లి దండ్రులు విన్న యిక్కడ పెద్దనది జరిపారు. శ్రీరంజుబారి రామభద్రరావుగారు సభకులధ్య

మిస్ మల్లాన్

క్షతవహించారు. మిస్‌మల్లాన్‌సేవాతత్పరతనూ విద్యారంగంలో ఆమె కృషినీ వస్తుతిస్తూ పలువురు పుర ప్రముఖులు ప్రసంగించారు.

మిస్ మల్లాన్ తమ స్వదేశమైన న్యూజిలాండ్ నుండి 16 సంవత్సరాల క్రితం మనదేశం వచ్చారు. ఈ ప్రాంతంలో బాలికలకోసం యేర్పాటయిన అనేక మిషనరీ ప్రాథమిక, పాఠశాలలోను, ఉన్నత పాఠశాలలలోను అదర్శ కృషిచేసి ఉన్నత విద్య ప్రమాణాలేర్పరచి విద్యార్థుల తల్లి దండ్రుల అపార అభిమానం చూరగొన్నారు.

'విద్యోదయ' పాఠశాల నాల్గవ వార్షికోత్సవం

శుభాకాంక్షలందజేస్తూ పలువురి ప్రశంసలు

విజయవాడ, మే 2

స్థానిక 'విద్యోదయ' పాఠశాల నాల్గవ వార్షికోత్సవం నభిమ కృష్ణాజిల్లా విద్యాశాఖాధికారి శ్రీ యస్. వీరయ్య చౌదరిగారి అధ్యక్షతను నిన్న సాయంత్రం ఇక్కడ ఆత్యుత్సాహంగా జరిగింది. విద్యార్థుల తలిదండ్రులూ, విద్యాభిమానులూ పెక్కుమంది ఈ ఉత్సవాలకు హాజరయ్యారు.

ప్రాథమిక తరగతులతో ప్రారంభించి, నాలుగేళ్ళలోనే 600 మంది విద్యార్థులుగల మాధ్యమిక పాఠశాలగా అభివృద్ధి చెంది, చక్కటి బోధనతో విద్యార్థులను ఆకర్షిస్తున్న 'విద్యోదయ' పాఠశాల దిన దినాభివృద్ధి చెందాలని నభిమ కృష్ణా డీ. ఇ. ఓ. శ్రీ వీరయ్య చౌదరిగారు శుభాకాంక్షల నందజేశారు. ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పాఠశాలను అభివృద్ధి పరుస్తున్న శ్రీ పొన్నం వీర రాఘవయ్యగారి కృషినీ, ఉపాధ్యాయ బృందం కృషినీ కొనియాడారు. శాసనమండలి సభ్యులు శ్రీ పి. శ్రీరామమూర్తిగారు వార్షికోత్సవాలను ప్రారంభిస్తూ అతిశ్రద్ధతో 'విద్యోదయ'ను అభివృద్ధిపరుస్తున్న ఉపాధ్యాయబృందాన్ని, మేనేజిమెంటునూ అభినందించారు. ఆధునిక విద్యాబోధనలు ప్రవేశపెట్టి, విద్యార్థుల అభిరుచులను కనిపెడుతూ ఉత్తమ పౌరుల్ని తయారు చేసే సంస్థగా "విద్యోదయ" పాఠశాల పెంపొందాలనికోరారు.

అనంతరం రిటైర్డు హెడ్‌మాస్టరు శ్రీ ని. వి. సీతారామయ్యగారు, 'ఏకాలాంధ్ర' ప్రధాన సంపాదకులు శ్రీ కాట్రగడ్డ రాజగోపాలరావు గారు పాఠశాల అభివృద్ధిని ప్రశంసించారు.

"విద్యోదయ" పాఠశాలకమిటీ కార్యదర్శి శ్రీ పొన్నం వీరరాఘవయ్యగారు పాఠశాల నిర్వహణలో సహాయపడుతున్న పెద్దలకు, దాతలకు ధన్యవాదాలందజేశారు. ప్రిన్సిపాలు పాఠశాల నివేదిక సమర్పించారు. అనంతరం బాలబాలికలు మనస్సైన నృత్య నాట్యాలు, విచిత్ర వేషాలు ప్రదర్శించారు.

సాహిత్య,సంగీత,నాటక అకాడెమికి కార్యాలయం

శ్రీ బ్రహ్మానందరెడ్డిచే శంకుస్థాపన

హైదరాబాద్, మే 2

ఆంధ్రప్రదేశ్ సాహిత్య, సంగీత, నాటక, లలితకళా అకాడెమీ కార్యాలయ భవనానికి ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నే దీర్కుడ శంకుస్థాపన చేశారు.

రవీంద్రభారతి ఆవరణలో ఈ కళాభవనం నిర్మింపబడుతుంది. (పి. పి.)

శాసనసభ్యులతో సమాలోచన కమిటీలు

విద్య, ఇరిగేషన్ మొదలగు శాఖలకు రాష్ట్రప్రభుత్వ నియామకం

హైద్రాబాద్, మే 1

విద్య, సాంఘిక సంక్షేమం పబ్లిక్‌వర్క్స్ ఇరిగేషన్, ప్రజారోగ్యం వైద్యశాఖ, వ్యవసాయం, ఎనుసంవర్ధకశాఖ, ఆడపులు, పశ్చిమ సంవర్ధకశాఖ, పరిశ్రమలకు సంబంధించిన శాఖలకు శాసనసభ్యులతోకూడిన సమాలోచన కమిటీలను ఏర్పాటుచేయడానికి రాష్ట్రమంత్రి వర్గం నిశ్చయించింది. ప్రతిఒక్క కమిటీలోనూ ఉభయసభలకు సంబంధించిన 15 మంది శాసనసభ్యులు ఉంటారు. ఈ కమిటీలను ముఖ్యమంత్రిగాని, లేదా ఆయా శాఖలకుచెందిన మంత్రులుగాని నియమిస్తారు.

సంబంధితశాఖ వ్యవహారాలకు సంబంధించి నంతవరకూ సమాలోచన కమిటీ ఇతరుకు క్రీతమే నియమించారు.

ఈ కమిటీలో షెడ్యూలు కులాలకుచెందిన సభ్యులను అర్థికాభివృద్ధి కార్పొరేషన్‌కు సంబంధించిన ప్రతినిధులు మూడింట ఒకవంతు వుంటారు. వీరు సరాసరి ఎన్నుకోబడతారు. మిగిలిన రెండువంతుల మందిని ప్రభుత్వం నామినేట్ చేస్తుంది.

గృహ నిర్మాణ పథకాలకు ప్రాధాన్యం

న్యూఢిల్లీ, మే 1

గృహనిర్మాణ సమస్యను జాతీయసమస్యగా తీసుకొని దానికి వ్యవసాయం, సహకార పథకాలకు సమానంగా ప్రాధాన్యం యివ్వాలని కేంద్ర గృహనిర్మాణ మంత్రిత్వశాఖ ప్రణాళిక సంఘాన్ని కోరింది.

వినోద యాత్రికుల సలహా సంఘం

దక్షిణ ప్రాంతీయ కమిటీ ఏర్పాటు

మద్రాసు, మే 2

వినోద యాత్రికులక